# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 03 అక్టోబర్ 2024

Digital Edition


# హైడ్రా'కు హైపవర్..

## ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం



**ప్రజా గొంతుక డెస్క్**

పరిరక్షణ ఏజెన్సీ- హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్సుకు గవర్నర్ జిష్ణుదేవ్వర్మ ఆమోదం తెలిపారు. రాజముద్ర పడటంతో ఇకపై హైడ్రా చేపట్టే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధతలభించింది. ఆ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. అప్పటివరకు హైడ్రాకిఈ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది.ఇది ఇలా ఉంటే ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్సు గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ నివృత్తి చేయడంతో జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం సహా ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకొని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపకశాఖ సేవలకు ఎన్ జారీ తదితర లక్ష్యాలతో జులై 19న జీవో ఎమ్‌ఎస్ ద్వారా రాష్ట్రప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది.జారీ తదితర లక్ష్యాలతో జులై 19న జీవో ఎమ్‌ఎస్ 99 ద్వారా రాష్ట్రప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది.రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తుండగా, ఆర్డినెన్స్తో మరిన్ని కీలక అధికారాలు హైడ్రాకు దాఖలుపడ్డాయి. ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇటీవలే పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది.ఆక్రమణలను పరిశీలించడం, నోటీసులివ్వడం, ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణల తొలగింపు అధికారం కల్పించే జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 374బీ ని ఆర్డినెన్స్లో చేర్చారు. అనధికారిక ప్రకటనలకు జరిమానాలు విధించే అధికారం హైడ్రాకు బదిలీ అయింది. పురపాలక చట్టం-2019 ప్రకారం సంబంధిత కార్పొరేషన్, మున్సిపాలిటీ కమిషనర్కు ఉన్న అధికారాలు, బీపాస్ చట్టం-2020 ప్రకారం జోనల్ కమిషనర్ నేతృత్వంలోని జోనల్ టాస్క్‌ఫోర్స్ కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా టాస్క్‌ఫోర్స్కు ఉన్న అధికారాలను హైడ్రాకు ఇచ్చారు.హెచ్ఎండీఏ చట్టం-2008లోని పలు సెక్షన్ల కింద కమిషనర్కు ఉన్న అధికారం, భూ ఆదాయ చట్టంలోని సెక్షన్ 1317ఎఫ్ ప్రకారం ఆక్రమణల తొలగింపు, ఆస్తుల పరిరక్షణకి ఆర్డీవో, కలెక్టర్కు ఉన్న అధికారాలు, అవే అంశాలకు సంబంధించి నీటిపారుదల చట్టంలోని అధికారాలు, జీవో ఎం.ఎస్-67 ద్వారా 2002లో యూడీఏ/ఎగ్జిక్యూటివ్ అధికారికిచ్చిన అధికారాలని హైడ్రాకు కట్టబెట్టారు.

# లడ్డూ విషయంలో సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలి

**ప్రజా గొంతుక డెస్క్**



సుప్రీం కోర్ట్ చేసిన వ్యాఖ్యలను బట్టి కేంద్రం దర్యాప్తు చేయాలని అన్నట్టు ఉందన్నారుషర్మిల. తిరుమల లడ్డూ విషయంలో సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని అందరికంటే ముందు కాంగ్రెస్ పార్టీ అడిగిందన్నారు.సందర్భంగా ఎయిర్పోర్టులో షర్మిలకు కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల లడ్డూ విషయంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే.. ఈ వ్యవహారాన్ని కేంద్రం దర్యాప్తు చేయాలని అన్నట్టుగా ఉందన్నారు. తిరుమల లడ్డూ విషయంలో సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని అందరికంటే ముందు కాంగ్రెస్ పార్టీ అడిగిందన్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని గవర్నర్ను కూడా కలవడం జరిగిందన్నారు.

# మహాత్ముడికి సీఎం

## రేవంత్ ఘన నివాళి

**ప్రజా గొంతుక డెస్క్**



అహింసనే ఆయుధంగా మలచిన సమరయోధుడు, మానవాళికి మానవత్వం నేర్పిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం ఉదయం లంగర్ హౌస్ బాపూ ఘాట్ లో నివాళు లర్పించారు.గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. సీఎం రేవంత్ తో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, వి. హనుమంతరావు, గుత్తా సుఖేందర్ రెడ్డి, కేకే తదితరులు బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలు, స్వాతంత్ర్యం కోసం పోరాడిన తీరును గుర్తు చేసుకున్నారు. బాపూ ఆశయాలే భారత దేశ భవిష్యత్తుకు మార్గదర్శకాలంటూ కొనియాడారు.అనంతరం బాపూఘాట్లో గాంధీని స్మరిస్తూ ఏర్పాటు చేసిన కచేరీని సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. బాపూఘాట్ కు వచ్చిన విద్యార్థులను కలిసి కరచాలనం చేశారు. బాగా చదువుకుని.. రేపటి పౌరులుగా దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని సూచించారు.

# హైడ్రాకు, రాహుల్ గాంధీకి సంబంధం లేదు

**ప్రజా గొంతుక డెస్క్**



తెలంగాణలో మూసీ, హైడ్రాకు ఎలాంటిసంబంధం లేదన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులను కబ్జా చేశారని సంచలన ఆరోపణలు చేశారు. అందుకే వారికి హైడ్రా అంటే భయం అంటూ కామెంట్స్ చేశారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ..'కేసీఆర్ ఇప్పుడు ఎక్కడ దాక్కున్నాడో కేటీఆర్ చెప్పాలి. ఆయన ఏం చదువుకున్నాడో అని అనుమానం వస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు 800 చెరువులను కబ్జా చేశారు. వారికే ఇప్పుడు భయం. హైడ్రాకు, మూసీకి, రాహుల్ గాంధీకి సంబంధం లేదు. హైదరాబాద్ పరిధిలోని చెరువులకు పూర్వవైభవం తెస్తాం.మూసీపై డీపీఆర్ సిద్ధం కానప్పుడు అవినీతి ఎలా జరుగుతుంది. 2016లో బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీని ప్రక్షాళన చేస్తా అన్నారు. కానీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు సిద్ధంగా ఉంది. మూసీ ప్రవాహానికి అడ్డుగా ఉన్న వాటిని మాత్రమే తొలగిస్తున్నారు. బయట రాష్ట్రంలో వీడియోలు ఇక్కడ ప్రచారం చేస్తున్నారు. ఎన్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న వాటిని మాత్రమే హైడ్రా కూల్చి వేస్తోంది. హైడ్రా పని వేరు. మూసీ ప్రాజెక్ట్ వేరు' అంటూ కామెంట్స్ చేశారు.

# సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెన్ లేదు




**ప్రజా గొంతుక డెస్క్**

నాలుగు నెలల్లోనే చంద్రబాబు సర్కార్పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని.. బాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో కూడా ఉన్నారని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పార్టీ అనుబంధ విభాగాల నేతలతో సమావేశమయ్యారు. రానున్న రోజుల్లో పార్టీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు దుష్ట రాజకీయాలపై మండిపడ్డారు.సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెన్ లేదు. స్కూళ్లు, చదువులు, విద్యాదీవెన, వసతి దీవెన పోయాయి. అమ్మ ఒడి, ఆస్పత్రులు, ఆరోగ్యశ్రీ పోయాయి. డోర్ డెలివరీ, వాలంటీర్ల వ్యవస్థ పోయింది. రైతు భరోసా, వ్యవసాయం కూడా పోయింది. ఇలా అన్ని అంశాల్లో పరిపాలన కుప్పకూలింది. విద్య, వైద్య-ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం తిరోగమనంలో ఉంది. రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతోంది. తప్పుడు కేసులు పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించడంలేదు. పారదర్శకత అన్నది ఎక్కడా లేదు" వైఎస్ జగన్ నిలదీశారు.విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం. ఎన్యుమరేషన్ను సరిగ్గా చేయలేకపోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి. తమకు నచ్చినవారికి మాత్రమే ఇస్తున్నారు. పరిపాలన ఇంత ఘోరంగా ఉంది. అందుకనే ప్రజలను డైవర్ట్ చేయడానికి కొత్త టాపిక్స్ తెర మీదకి తెస్తున్నారు. ఆ కొత్త టాపిక్స్ ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. వీళ్ల చేసిన పనులతో దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు" అని సీఎం పేర్కొన్నారు.

# బందర్ పోర్టును రాజధాని పోర్టుగా

**ప్రజా గొంతుక డెస్క్**



మచిలీపట్నం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బందర్ పోర్టును రాజధాని పోర్టుగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. గత వైసీపీ పాలకులు పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని సీఎం ఆరోపించారు. నగరంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి కనిపిస్తోందని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేర్చారని, కానీ దాని ప్రక్షాళనకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తొలగించాలంటే కనీసం రెండు, మూడేళ్లు పడుతుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఈ పనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రం లో. ఘనంగా గాంధీ జయంతి

**ప్రజా గొంతుక. ప్రతినిధి.**
**కామారెడ్డి. 02.24.**



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం రోజున స్థానిక గంజ్ రోడ్ లోని గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ,, శాసన సభ్యులు వెంకటరమణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, పాల్గొన్న జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, మున్సిపల్ కమీషనర్ సుజాత, అధికారులు, తదితరులు.

## ఘనంగా లాల్ బహుదూర్ శాస్త్రి మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక్ భవనంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు లిమాజీ జడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి లాల్ బహుదూర్ శాస్త్రి మరియు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులర్పించినారుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,టౌన్ అధ్యక్షుడు సూర్య నరసింహ గౌడ్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిల్లా మురళి, బొడిగె బాలకృష్ణ, ఆవుల యేసు, ఎండి యేజాస్, ఎర్ర లింగస్వామి, బండమీది వెంకటేష్ నల్ల నరసింహ పాల్గొన్నారు.

## ఘనంగామహాత్మాగాంధీజన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ)





హాలియా మున్సిపాలిటీ లో జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు తేదీ.02.10.2024 న ఉదయం 10 గంటలకు పురపాలక సంఘ హాలియా కార్యాలయ సమావేశం మందిరం నందు ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి గారి అధ్యక్షతన జరుపుకోవడం జరిగింది.అనంతరం కార్యాలయ ప్రాంగణంలోస్వచ్ఛ భారత్ దివాస్ లో భాగంగా స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి గారు, ,వైస్ చైర్ పర్సన్ గారి సలహాదారులు పిల్లి ఆంజనేయులు గారు, కౌన్సిలర్లు,3 వ వార్డు కౌన్సిలర్ అన్నేపాక. శ్రీనివాసులు గారు,6 వ వార్డు కౌన్సిలర్ గారి సలహాదారులు గౌని రాజా రమేష్ గారు,8 వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్ గారు,9 వ వార్డు కౌన్సిలర్ గారి సలహాదారులు తక్కలపల్లి సైదులు గారు కోఆప్షన్ సభ్యురాలు ఎస్కే సమీనా సుల్తానా గారి సలహాదారులు ఎస్కే అన్వర్ గారు, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ గారు మరియు పుర ప్రముఖులు, మున్సిపల్ మేనేజర్ మేనేజర్, యం ఏ రషీద్, ఆర్ ఓ శ్రీధర్ రెడ్డి టి ఎం సి వసంత్ కుమార్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవి కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది ఆర్.పి లు పాల్గొని స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ

**ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి**



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి , టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని శాంతియుతంగా ప్రజలందరూ జీవించాలని గాంధీజీ కన్న కలలను సాకారం చేయడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు భారతదేశానికి శాంతియుత మార్గంలో స్వాతంత్రాన్ని అందించిన గొప్ప వ్యక్తి గాంధీ అన్నారు దేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కలిగించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, శ్రీ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మరబోయిన రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, పోలిశెట్టి భాను ప్రకాష్, కక్కెర్ల నాగయ్య, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ల వెంకన్న , ఈదునూరి ప్రభాకర్, మౌటం కృష్ణంరాజు, తాళ్లపల్లి చెన్నకేశవులు, పేరాల ఉపేందర్, తాళ్లపల్లి భాస్కర్, కొత్తకొండ గణేష్, పొట్లపల్లి వీరస్వామి, మూసిని సారయ్య, కొత్తకొండ విద్యాసాగర్, కందిక వీరస్వామి, వద్దే సంతోష్, గద్దం ఆనందం, మహమ్మద్ అమీద్, మహమ్మద్ అఫ్జల్, దేవన బోయిన విజేందర్, జంజాల యాకూబ్, జన్ను రవి, మహమ్మద్ పాషా,వద్దూరి కుమార్, కందిక వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా స్వాతంత్ర సమర యోధులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి స్పూర్తి ప్రదాత, సత్యాగ్రహమే ఆయుదంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ, స్వతంత్ర అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్,రత్నం రజనీకాంత్, నర్రా రాము,భోగాల శ్రీనివాస్ రెడ్డి, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి,గాదె మాధవరెడ్డి, బండారు నాగేశ్వరావు యూత్ నాయకులు గాడి విజయ్, జమిర్,మహిళ నాయకురాలు పిట్టల లక్ష్మీకాంతం,శారద తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీలో గాంధీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :అక్టోబర్ 02:షేక్ షాకీర్ :నాగార్జునసాగర్ నియోజకవర్గం :హాలియా




జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు తేదీ.02.10.2024 న ఉదయం 10 గంటలకు పురపాలక సంఘ హాలియా కార్యాలయ సమావేశం మందిరం నందు ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరుపుకోవడం జరిగింది.అనంతరం కార్యాలయ ప్రాంగణంలోస్వచ్ఛ భారత్ దివాస్ లో భాగంగా స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి,వైస్ చైర్ పర్సన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు, కౌన్సిలర్లు,3 వ వార్డు కౌన్సిలర్ అన్నేపాక. శ్రీనివాసులు ,6 వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు గౌని రాజా రమేష్ ,8 వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్,9 వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు తక్కలపల్లి సైదులు కోఆప్షన్ సభ్యురాలు ఎస్కే సమీనా సుల్తానా సలహాదారులు ఎస్కే అన్వర్ మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ మరియు పుర ప్రముఖులు, మున్సిపల్ మేనేజర్ యం ఏ రషీద్, ఆర్వో శ్రీధర్ రెడ్డి, టీఎంసీ వసంత్ కుమార్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవి కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది ఆర్ పి లు పాల్గొని స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి దేవలమ్మ నాగవరం గ్రామ స్పెషల్ ఆఫీసర్ వై నితీష్ కుమార్ హాజరైనారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ వై నితీష్ కుమార్ మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ సతీష్ కుమార్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవలమ్మ నాగారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన ఆశయాలను ఆయన భావాలను ప్రజలందరూ కూడా ఆచరించి ముందుకు పోవాలని అన్నారు. అదేవిదంగా గ్రామ సభలో గ్రామములో నటువంటి సమస్యల మీద చర్చించి వాటిని పూర్తి చేయాలని చర్చించినారు. అదేవిధంగా పనికి ఆహార పథకం పనులను గుర్తించుటకు 2025, 2026 సంవత్సరానికి గాను పనులను గుర్తించి,పనులు చేయించుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ వై నితీష్ కుమార్ తెలియజేశారు.అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి పరిశుద్ధ కార్యక్రమాలపై చర్చించి గ్రామములో అపరిశుభ్రంగా ఉన్నటువంటి ఏరియాలను గుర్తించి ఎప్పటికప్పుడు శుభ్రతను పాటించాలని తెలియజేశారు ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ మాజీ వార్డ్ మెంబర్ శిలువేరు రమేష్ కుంటి పారిజాత అంగన్వాడీ టీచర్స్ కొయిగూర జంగమ్మ ,విజయలక్ష్మి ఆశా వర్కర్స్ డాకోజి శోభ వడ్డేపల్లి యశోద డాకోజీ హిందూ మహిళా సంఘం సభ్యులు పినింటి ఇంద్రమ్మ పీనింటి ప్రమీల బింగి భాగ్యమ్మ పందుల సరస్వతి బల్గూరి ఇంద్రమ్మ ఏసూరి యాదమ్మ కానుగుల జంగయ్య పనుమటి బుచ్చిరెడ్డి సట్టగల రాములు వడ్డేపల్లి పెంటయ్య కారోబార్ రమేష్ వాటర్ మెన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ155వ జయంతి

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహాత్మ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మరియు చౌటుప్పల్ మండలం అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ మహాత్మ గాంధీ కన్న కలలు అమలుకవలని వారు ఇచ్చిన సందేశం పెద ప్రజల బగోగుల కొరకు ఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో నడిపించిన తీరు వలన స్వతంత్రం మనకు దకినది వారి ఆశయాలు నెరవేర్చాలని ప్రభుత్వాలను కోరినారు. బాపూజీ స్ఫూర్తి దేశానికి ఆదర్శం.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేశం గౌడ్,టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్,మండల పార్టీ ఉపధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మరగోని అశోక్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు,పాశం రఘుపతి,గోవిందా చారి,యట వెంకటేశం,తడక కోటేశ్వర్,సిలివేరు గాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మానవ వనరుల కేంద్రం హాలియాలో గాంధీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :అక్టోబర్02: షేక్ షాకీర్ :హాలియా




నల్గొండ జిల్లా నాగల సాగర్ నియోజకవర్గం మండల విద్యాధికారి అనుముల :మహాత్మా గాంధీ 156 వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మానవ వనరుల కేంద్రం హాలియాలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహింపబడ్డాయి మహాత్మా గాంధీ భారతదేశానికి శాంతి అహింస అని రెండు సిద్ధాంతాల ఆధారంగా అహింసా మార్గంలో స్వాతంత్రాన్ని సిద్ధింపజేసినాడు తను నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణ త్యాగాన్ని చేసినటువంటి మహానుభావుడు కావున భారత ప్రభుత్వం బాపూజీ గా కీర్తిస్తున్నారు ఈనాటి కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి ఉపాధ్యాయుడు పాంపాటి అరవింద్ కుమార్ సి ఆర్ పి గోవిందు మండల వనరుల కేంద్రం స్టాఫ్ నెంబర్స్ ప్రవీణ ప్రవంతి బీమా తదితరులు పాల్గొన్నారు

# జిన్నారం తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 02



జిన్నారం గ్రామం లో నిర్మిస్తున్న శివాలయం ఎదుట సర్వే చేసి కడీలు పాతడంతో గ్రామ ప్రజలు పెద్దలు రాజకీయలకు అతీతంగా సోమవారం రోజు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసి శివాలయం ఎదురుగా పాతిన కడీల గురించి వివరించారు మరలా ఒకసారి సర్వే నిర్వహించి గ్రామస్తులకు సహకరించాలని గ్రామ పెద్దలు ప్రజలు కోరారు తాసిల్దార్ మాట్లాడుతూ వారం రోజుల్లో సర్వే నిర్వహించి గ్రామ ప్రజలకు సహకరిస్తానని ఆయన తెలిపారు

# జీవితాన్ని జాతికి అంకితం చేసిన నిస్వార్ధ పరుడు జాతికిత మహాత్మా గాంధీజీ.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



శంషాబాద్ మున్సిపాలిటీ లోని :దేశం కోసం స్వాతంత్రం కోసం తన జీవితాన్ని జాతికి అంకితం చేసిన నిస్వార్ధ పరుడు మహాత్ముడని శంషాబాద్ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్, అన్నారు. మహాత్మగాంధీ జయంతి పురస్కరించుకొని శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం సభ్యులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన,శంషాబాద్ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ కుమార్ ముదిరాజ్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా మహాత్ముని విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..సత్యం, ఆహింసం మార్గం ఎంచుకొని విజయం సాధించారని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక /కేసముద్రం/ అక్టోబర్/ 2



కేసముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నందు అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మర్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీలి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావుఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, బందారు దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వోలం రమేష్, సిహెచ్ వసంతరావు, ఎండి అయబ్ ఖాన్, యాదగిరి,వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ, మాజి ఎంపీటీసీ బలు,మల్సూర్,దామరకొండ ప్రవీణ్,చిలువేరు సమ్మయ్య గౌడ్,బలు,తరాల సుధాకర్, పూలపాక నాగరాజు,చెడుపల్లి ఎలేందర్, ఎండి తాజుద్దీన్, రషీద్ ఖాన్,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి, యాకూబ్, కనుకూల రాంబాబు,సరయ్య,సేవల్, బన్నిశెట్టి వెంకటేష్, పోకల శ్రీనివాస్, ఎండీ సమీర్, అరుణ్,బాధ్య,ఉప్పునుంతల శ్రీను, మామిడిచెట్టు మల్లయ్య, బాల,మాధ రమేష్, సుందర్ వెంకన్న, సముద్రాల మహేష్,పిల్లి రమేష్,బానోత్ వెంకన్న,ఆగి చిన్న వెంకన్న, కిరణ్, ఎండి నూరోద్దీన్,బాల్మోహన్,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

## లడ్డు కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి రింగు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు,తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంలో కల్తీ చేసి హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని,హిందువుల దేవాలయాలలో హిందువులే ఉద్యోగస్తులుగా ఉండాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో చీమకుర్తి సుబ్బారావు,పార్వతి,తంబళ్ల రవి,శ్రీనివాసరావు,ప్రతాప్,దేవాలయాల పురోహితులు,వాసవి క్లబ్ మెంబర్స్,ప్రజలు పాల్గొన్నారు.

# కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక న్యూస్/ మంథని/ అక్టోబర్ 2



మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామ నివాసులైన కటుకు రమ్య-శ్రీధర్ దంపతులు వారి కుమారుడు మణికంఠ జన్మదినం సందర్భంగా మన గోదావరిఖని గాంధీనగర్ లో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నడవ లేని స్థితి లో ఉన్న మహిళ సబేరా కు 5000 రూపాయల ఆర్థిక సహాయం కటుకు నాగయ్య చారిటబుల్ ట్రస్ట్ మరియు భరోసా ఫౌండేషన్ ఆద్వర్యంలో ఇప్పించడం జరిగింది. ఇంత మంచి సేవ కార్యక్రమం చేసిన కటుకు రమ్య శ్రీధర్ దంపతులను మరియు ఇందుకు సహకరించిన ట్రస్ట్ చైర్మన్ కటుకు ప్రవీణ్ కుమార్, భరోసా ఫౌండేషన్ చైర్మన్ నసీమ బేగం ని బస్తి వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విఠల్ నగర్ క్లబ్ ఆటో యూనియన్ మాజీ ప్రెసిడెంట్ దండే మహేందర్, బస్తి వాసులు పాల్గొన్నారు.

# చర్లమండలంలోఘనంగాగాంధీ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గాంధీ జయంతి సందర్భంగా చర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన టిపిసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్.ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు కారంపూడి సాల్మన్, మాజీ ఎంపీటీసీ మడకం పద్మజ,సుందరి సురేష్,తోటమల్ల వరప్రసాద్ ఇర్ప శ్రీనివాస్ రావు,యాట్ల వెంకటేశ్వర్లు పొగాకు సత్తిబాబు, ఇందల బుచ్చిబాబు, తాటి రామకృష్ణ, రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయ నేతకుజన్మదినశుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 02:షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గంలోని సామాజిక సేవకులు, అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలతో నిరంతరం నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు తనవంతు అహర్నిశలు కృషి చేస్తూ గ్రామీణ పేద విద్యార్థులకు అండగా ఆత్మీయ బంధువుగా విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందుతూ అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏ కే ,ఫౌండేషన్ ఛైర్మెన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ,ఉన్నత విద్యావంతులు,పేదవర్గాలకు తనకున్నదాంట్లో తనకు తోచినంత సాయం చేస్తూ నిరుపేద నిరుద్యోగులకు పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగం పొందేందుకు సబ్జెక్టు నిపుణులచే తయారు చేసిన మెటీరియల్ ను ఉచితంగా ఊరూరా పంపిణీ చేస్తూ మండుటెండల్లో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి, ఆదివారాల్లో హాలియా పట్టణంలో ఎండాకాలం మజ్జిగ పంపిణీ చేసిన నిరాడంబరులు స్నేహశీలురు శ్రీ కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్ కి మా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నూరేళ్ళు ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాము



# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం
డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి సమక్షంలో పంచాయతీ సిబ్బందికి వారు చేసిన సేవలను గుర్తించి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డీలర్ తమ్మలి రామచంద్రయ్య,మాజీ ఎంపిటిసి చిలిమిళ్ల ఆనందం,గౌడ సంఘం అధ్యక్షులు మలే కృష్ణయ్య గౌడ్, రెడ్డి రవి చందర్,కడుమూరి రాంరెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ నాగని ఎల్లయ్య,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగని ఆంజనేయులు, ఉపాధ్యాయులు దప్పు శ్రీను, ఘంటసాల పెంటయ్య, మిద్దె భీమయ్య,యువజన సంఘాల నాయకులు కొడుదుటి భాను,రాజు,ఏఎన్ఎం జంగమ్మ, అంగడి వాడి టీచర్స్ అనసూయ, పద్మమ్మ,లలిత,ఆశ వర్కర్లు స్వరూప,లావణ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది,కరోబార్ దండు వెంకటయ్య,గుడల రమేష్, వెంకటయ్య,చంద్రయ్య,బాబు, కేశవులు,యాదయ్య,వెంకటయ్య, యాదయ్య, కొడుదుటి బాలమ్మ, రాధ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తొలి మలిదశ ఉద్యమకారుడికి ఘనంగా సన్మానం

వలిగొండ అక్టోబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన తొలితరం మలిదశ ఉద్యమకారుడు వలిగొండ మండల జేఏసీ కన్వీనర్ కళ్లెం లక్ష్మారెడ్డి కి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా కళ్లెం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మరగోని శ్రీనివాస్ గౌడ్. ఈ తప.మల్లేశం. తదితరులు పాల్గొన్నారు

# యాదవ మరియు మైనార్టీ సంఘం నాయకుల

## కుటుంబాలని పరామర్శించించిన

ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 02: షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం





నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం

1.తిరుమలగిరి మండల కేంద్రం లో సాగర్ నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు, సూర్య పేపర్ న్యూస్ రిపోర్టర్ అకెనబోయిన రవిశంకర్ తండ్రి అకెనబోయిన పిచ్చయ్య స్వర్గస్తులైనారు అనే విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్నీ ఇవ్వడం జరిగినది.

2.చిల్కాపురం గ్రామానికి చెందిన తిరుమలగిరి మండల మైనార్టీ నాయకులు షేక్ ఖలీల్ మాతృమూర్తి షేక్ బోన్నమ్మ ప్రమాదపుశాత్తు కాలు జారీ కిందపడటం వలన తొంటి విరిగి శాస్త్ర చికిత్స చెయించుకోవడం జరిగినది అట్టి విషయం తెలిసి వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి,త్వరగా కోలుకుంటారు అని మనో ధైర్యాన్నీ ఇచ్చిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు సర్నాల కొండల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మంపాటి శ్రీను, ఖమ్మంపాటి లచ్చయ్య, సైదిరెడ్డి,నల్లబోతు వెంకటేశ్వార్లు యాదవ్,కొర్రపిడత మల్లయ్య యాదవ్, మేకల శివ యాదవ్, మన్నెం కోటి, మోకారాల అనిల్, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుడు. ఈ తాప.మల్లేశంకుఘనంగా సన్మానం

వలిగొండ అక్టోబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన.మలిదశ ఉద్యమకారుడు వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఈతాప మల్లేశం కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఉద్యమకారుడిగా తనకు సన్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు

# ఇష్టంతో కష్టపడి చదివితే విజయం సాదిస్తాయఏకే

## ఫౌండేషన్ చైర్మన్ ఝుకట్టే బోయిన అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్02: షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం



ఇష్టంతో కష్టపడితే విజయం సాధించి తీరుతాం అని నిరూపించిన మణిదీప్ ని సన్మానించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ఉప్పల సత్యనారాయణ, అన్నపూర్ణ యొక్క పెద్ద కుమారుడు ఉప్పల మణిదీప్ గత కొంతకాలంగా ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ కి ప్రిపేరవుతున్నాడు పేద కుంటుంబం, గ్రామీణ నేపథ్యం అయిన పట్టు వదలకుండా ఎన్ని ఓడిదోడుగులు ఎదురైనా ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం గా కష్టపడి చదివి అతి చిన్న వయస్సు లో జూనియర్ లెక్చరర్ (గెజిటెడ్ ఆఫీసర్)గా ఉద్యోగం సాధించినలి మణిదీప్ ని ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఇంటికి వెళ్ళి శాలువ తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి ఇంకా తన లక్ష్యన్ని వదలకుండా గ్రూప్ 1 పోస్ట్ సాధించాలని అదే విధంగా తన యొక్క ప్రేపరషన్ మెలుకువలు ఏ కే ఫౌండేషన్ ద్వారా నిర్వహించబోయో కార్యక్రమంలో గ్రామీణ నేపథ్యం కలిగి ప్రభుత్వ ఉద్యోగాలకి ప్రిపేరావుతున్న పేద విద్యార్థుల కి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల యాదవ సంఘం నాయకులు సర్నాల కొండల్ యాదవ్, యువ నాయకులు మేకల శివ యాదవ్,మన్నెం కోటి, మోకారాల అనిల్ తదితరులు పాల్గొన్నారు

# శాంతి అహింసదేశప్రజలు అలవర్చుకోవాలి

/చింతల దామోదర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం లో సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మహాత్మా గాంధీ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాంతి,అహింస దేశ సమగ్రత అరవార్చు కోవాలని, స్వాతంత్రాన్ని సాధించడంలో మహాత్మా గాంధీ పాత్ర చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి రైతులు కే రామ్ రెడ్డి ఎం రామలింగారెడ్డి ఎస్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## గాంధీ జయంతి, రక్తదాన శిబిరము

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం భవనంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సంఘం లో ఉన్న మాహాత్మాగాంధీ విగ్రహానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం యువజన విభాగం అధ్యక్షుడు పబ్బ నరేష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్, జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా ముఖ్య అతిదులుగా హాజరై సంఘంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. రక్తదానం చేయడం మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఏడాదిలో కనీసం రెండు సార్లు అయినా రక్తదానం చేయడం మంచిది అన్నారు. సేకరించిన రక్తం తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరిలో సేవా గుణం పెంపొందుతుందని యువజన విభాగం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి అన్నయ్య గుప్తా, మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, యువజన విభాగం అధ్యక్షులు పబ్బా నరేష్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రమాకాంత్ తో పాటుగా వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ రమేష్ గుప్తా, ప్రవీణ్ కుమార్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు అవోపా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ఐ వి ఎఫ్ జగద్గిరిగుట్ట అధ్యక్షుడు నాగరాజు ,సంఘం సభ్యులు , జగద్గిరిగుట్ట సీనియర్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రక్త దాతలకు ధన్యవాదాలు : సంఘం యూత్ కమిటీ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా : జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం తలసీనియా సిక్లీసెల్ సొసైటీ సహకారంతో యూత్ కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన రక్తదాతలకు యూత్ కమిటీ అధ్యక్షుడు పబ్బ నరేష్ కుమార్ గుప్తా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . సేకరించిన రక్తాన్ని తల సేమియా వ్యాధిగ్రస్తులకు వినియోగిస్తారని ఆయన తెలిపారు. సంఘంలో తలపెట్టే కార్యక్రమాలకు సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న సంఘం పెద్దలకు, శిబిరానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, స్థానిక నేతలకు, సంగం యూత్ విభాగానికి , మహిళా విభాగానికి ఇతర నేతలకు నరేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పదవీ విరమణ పొందిన హెూంగార్డును

## ఘనంగా సత్కరించిన

జిల్లా ఎస్పీ ఝ- శరత్ చంద్ర పవర్ -ఐపిఎస్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:అక్టోబర్ 02
:షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా





నల్లగొండ జిల్లాలో 26 సంవత్సరాల కాలం పాటు హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తూ చండూర్ పోలీసు స్టేషన్లో పనిచేస్తూ నేడు పదవీ విరమణ పొందిన మునిరుద్దీన్ ని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి ఘనంగా సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు.మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించిన సైదులు కుటుంబ సభ్యులకు ఈ రోజు జిల్లా కార్యాలయంలో ఎస్పి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ. ఆర్ డియస్పి శ్రీనివాస్,హెూం గార్డ్ ఆర్.ఐ నరేష్, ఆర్.యస్.ఐ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# మహాలయ అమావాస్య కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**, (అక్టోబర్2) సూర్యాపేట:**



జిల్లా కేంద్రంలోని అలంకార్ బజార్ నందు బుధవారం మహాలయ అమావాస్య కమిటీ ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య సందర్భంగా సుమారు 1500 మందికి అన్నదానం వితరణ చేసినట్లు తెలిపారు.పితృ దేవతల ను సంతృప్తి పరచడం కోసం,పితృ దోష విముక్తి కొరకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు.అన్ని దానాల్లో అన్న దానం మహాదానమని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం పేద ప్రజల ఆకలిని తీర్చడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రంలో మహాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు గొడుగుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేరుస్తున్న ఆటో డ్రైవర్లకు గాంధీ జయంతి సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది ఆటో డ్రైవర్లకు గొడుగులను బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.గ్రామీణ నిరుపేద ప్రజలకు ఆటో డ్రైవర్లు సురక్షిత ప్రయాణం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,లయన్స్ క్లబ్ మాజీ డిసీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటి పెల్లి రాం రెడ్డి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,వాసం ప్రసాద్, బొమ్మ కంటి నవీన్,సుదవేణి మురళి,సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అహింస మార్గంతో సంఘర్షణలకు పరిష్కారం

## మహాత్మా గాంధీ పుట్టిన రోజు వేడుకలు

ప్రజా గొంతుక అక్టోబర్ 2 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




అక్టోబర్ 02:, మహాత్మా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ మున్సిపాలిటీ, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ ఆధ్వర్యంలో గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ మాట్లాడుతూ అహింస ఆయుధంతో భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సహాయ నిరాకరణ, దండి ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి ఎన్నో మహత్తర ఉద్యమాలను ఆయన నాయకత్వం వహించాడని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశంలో శాంతియుతంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మందిని సమీకరించాడని అన్నారు. స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటంలో సత్యం, స్వావలంబన దిశగా గాంధీ చూపిన మార్గం అనునిత్యం ఆచరణీయమైనది అన్నారు. అహింసా ప్రతిఘటనతో దేశంలోని భిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను ఏకం చేసింది గాంధీ గారని అన్నారు. అతని నాయకత్వం ఆంగ్లేయుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పౌర హక్కులు, సామాజిక న్యాయం కోసం జరుగుతున్న అనేక ఉద్యమాలకు ప్రేరణనిచ్చింది అన్నారు. నేడు మహాత్మ గాంధీని ప్రపంచవ్యాప్తంగా శాంతి, ధైర్యాలకు ప్రతీకగా ప్రజలంతా చూస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పానుగంటి మల్లయ్య, చిదేళ్ళ వెంకటేశ్వర్లు, ఇమ్మడి భద్రయ్య, గోవిందు కొండయ్య, సముద్రాల ప్రభాకర్, గుద్దేటి జంగయ్య, వైస్ చైర్మన్ రహమత్ అలి, గాజుల మురళీ, పొన్నబోయిన సైదులు, తౌఫిక్ ఖాద్రి, గుద్దేటి జంగయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితులు కలిసి అన్నదానంచేయడం అభినందనీయం

మహాలయ అమావాస్య అన్నదానాన్ని ప్రారంభించిన పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డి
డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్నేహితులంతా ఒక్కటై మహాలయ అమావాస్య రోజున అన్నదానం చేయడం అభినందనీయమని పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ లు అన్నారు.లి మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని బ్లూ సి కేఫ్ సమీపంలో గుండా వెంకన్న మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. స్నేహితులంతా కలుసుకొని వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమాజసేవలో పాలుపంచుకోవాలని తమకు చేతనాయినంతలో పేదలకు సహాయం చేయాలని కోరారు. వెయ్యి మందికి అన్నదానం ఏర్పాటు చేసిన గుండా వెంకన్న మిత్ర బృందాన్ని వారు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఝు ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా, సంతోషిమాత దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మణపల్లి మురళీధర్, సుమన్ యువసేన అధ్యక్షులు గుండా వెంకన్న, గుండా వెంకన్న మిత్ర బృందం గోపారపు రాజు, బొల్లం సురేష్, రాము, సతీష్, రాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆజాద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు బైరు శైలేందర్ ఎలిమినేటి అభినయ్, వేములకొండ పద్మ, చింతమల్ల రమేష్, పోల గాని బాలు గౌడ్, గండూరి రమేష్, తదితరులు ఉన్నారు.

# పుస్తక రూపంలో బతుకమ్మ పాటలు

## ప్రచురించడం అభినందనీయం

బతుకమ్మ పాటల పుస్తకం మహిళలకు ఎంతో ఉపయోగకరం
బతుకమ్మ పాటల పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి,
మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబించే బతుకమ్మ పండుగకు ముఖ్యంగా కావలసింది పాటలని అలాంటి పాటలు నేడు సెల్ ఫోన్లలో డీజేలలో వస్తున్నాయి తప్ప పుస్తక రూపంలో దొరకడం లేదని ఎస్ ఫౌండేషన్ చైర్మన్, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత అన్నారు. వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం ప్రచురించిన బతుకమ్మ పాటల పుస్తకాన్ని బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మహిళలతో కలిసి ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. వెనుకట బతుకమ్మ పాటల పుస్తకాలకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని పండగ సమయంలో పుస్తకాలు కొనుగోలు చేసి పాటలు నేర్చుకునేందుకు మహిళలు పోటీలు పడే వారన్నారు. ప్రస్తుతం సీడీలు సెల్ఫోన్లో పాటలు వస్తుండడంతో పుస్తకాలు కనుమరుగయ్యాయని అన్నారు. బతుకమ్మ పాటల పుస్తకాలు కనుమరుగవుతున్న సమయంలో మంచి ఆలోచన చేసి బతుకమ్మ పాటల పుస్తకాన్ని రూపొందించిన వాసవి సేవా సమితిని ఆమె అభినందించారు. ఈ బతుకమ్మ పాటల పుస్తకాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు బతుకమ్మ పాటలు ఎంతో అవసరమని అలాంటి పాటల పుస్తకాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో రూపొందించి ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. పట్టణ ప్రజలు మహిళలు ప్రశాంత వాతావరణంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను జరుపుకోవాలని కోరుతూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్పర్సన్ ఉప్పల లలిత ఆనంద్, మహిళ నాయకురాలు మొరిశెట్టి సంధ్యారాణి, గండూరి పావని, నిమ్మల స్రవంతి, సల్మా మస్తాన్, విజయ, వల్దాస్ సౌమ్య, బచ్చు నీరజ తదితరులు ఉన్నారు.

# మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్.

ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్



నెహ్రూ యువ కేంద్ర మరియు శివ రుద్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాములపల్లి యువజన సంఘం అధ్యక్షుడు గుత్తికొండ పవన్ ఆధ్వర్యంలో బుధవారం రోజు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది మరియు స్వచ్ఛత హి సేవ 2024. కార్యక్రమన్ని పురస్కరించుకుని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు యువజన సంఘం నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు మంత్రి వంశీకృష్ణ,ఇంగ్లే రమేష్ ,బోగ హరికృష్ణ, జయప్రకాష్ ,సమ్మయ్య,ప్రభాకర్, మురళి,రాజు, సాయికృష్ణ ,జశ్వంత్ ,అజయ్,రాకేష్,చరణ్ తేజ, శ్రీరామ్, విశ్న్, రాకేష్, నాగచారన్, శివకాంత్, సాయి, అఖిల్ మరియు యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఈరోజు దేవరకొండ నియోజకవర్గం బీసీ

## సంఘం అధ్యక్షుడు సరికొండ జనార్ధన్

ప్రజా గొంతుక అక్టోబర్ 2 డివిజన్
ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు
దేవరకొండ జిల్లా నల్గొండ



పెత్తర మాస వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 50 నిరుపేద మహిళలకు చీరలు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం బీసీ సంఘం ఉపాధ్యక్షులు ఎన్ ఎన్ చారి మరియు ఉపాధ్యక్షులు ఓ యాదగిరి మురహరి కామోజా మురళి ఎల్లయ్య రాములు జనార్ధన్ రాజు కుమారులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల మరియు పట్టణ ఆర్యవైశ్య కమిటీల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచి కంటి భాస్కర్ గుప్త సోమర సత్తయ్య గుప్తా మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్ర శేఖర్ గుప్త పట్టణ అధ్యక్షులు పాలడుగు వెంకటేశం గుప్తా హాజరైనారు. మండల అధ్యక్షుడు కామీశెట్టి చంద్రశేఖర్ గుప్త మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన పోరాటం, సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహాత్మ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని ఈ యొక్క కార్యక్రమంలో దాచేపల్లి శ్రీనివాస్ కామ్ శెట్టి భాస్కర్ కూర కృష్ణమూర్తి గజవల్ల వెంకటయ్య నీల రమేష్ గజ్జల భాస్కర్ శోభన్ బాబు రవి జువెలరీ నాంపల్లి రమేష్ చెరుకు అశోక్ కొండ భాస్కర్ సూర్యనారాయణ సింగిరి కొండ శీను సతీష్ కేదారి నాథ్ తెలుకుంట్ల కిషన్ కటికం ప్రశాంత్ కాన్సెట్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల, ప్రగతి నగర్లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 126 డివిజన్ జగద్గిరిగుట్ట డివిజన్ లోని మహాత్మగాంధీ రక్త దాన శిభిరంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, దమ్మని శ్రవణ్ కుమార్, అవిజె జేమ్స్, బేకు శ్రీనివాస్,రంగారావు, కోలన్ రాజశేఖర్ రెడ్డి, గణేష్,కృష్ణారెడ్డి, నాగరాజు, సతీష్ బాబు, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, ఖలీమ్ ,బాలప్ప, రఫాత్, రాంచందర్ నాయక్, వీర బాబు, మల్లికార్జున్, రవి, కృష్ణ గౌడ్, రషీద్, పిల్లి ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకులు లక్ష్మి, చంద్రకళ, స్వాతి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి**




డిండి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో వర్తక సంఘం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలా వెంకటేష్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన స్వాతంత్ర సమరయోధులు ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత గాంధీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలా వెంకటేష్,రమేష్,మల్లేష్, రాంబాబు,సురేష్,సత్యం,రాజు, విజయ్,ప్రవీణ్,సంతోష్, సతీష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో శాటిలైట్ రాబంధులు

## మావోల పన్నాగమా?


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
భద్రతాబలగాల వ్యూహమా?



భద్రాద్రికొత్తగూడెం జిల్లా దండకారణ్యంలో సంచరిస్తున్న ట్రైన్డ్ రాబంధులు పలు రాబంధులకు శాటిలైట్ ట్రాన్స్ మీటర్లు, కెమెరాలు సంచరిస్తూ అలిసిపోయి భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలం అటవీప్రాంతంలో సేదదీరిన ఓరాబంధు రాబంధును బంధించి మాంసాన్ని ఆహారంగా పెట్టిన స్థానికులు నిమిషాల్లో అరకిలో మాంసం స్వాహా చేసిన రాబంధు అనంతరం ఆరాబంధుని వదిలేసిన స్థానికులు రాబంధు ఒంటికి జీపీఎస్ ట్రాన్స్ మీటర్, కెమెరా సైనిక శిబిరాలు. గుర్తించేందుకు మావోయిస్టులు రాబంధులకు శిక్షణ ఇచ్చి ఉంటారని లేదంటే మావోయిస్టుల ఆచూకీ కోసం భద్రతాబలగాలే రాబంధులకు సాంకేతిక పరికరాలు జోడించి ఉంటారని భావిస్తున్న స్ధానికులు.శాటిలైట్ రాబంధుల సంచారంపై కూపీ లాగుతున్న తెలంగాణ పోలీసులు.

# ఘనంగా మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస మార్గం ద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించారు అని అన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో భారతదేశానికి బ్రిటిష్ వారి నుండి విముక్తి కలిగించిన మహనీయుడని కొనియాడారు. గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, కమిషనర్ ఆయాజ్, కౌన్సిలర్లు, మండల వైశ్య సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకు గుర్తింపు లైన్ మెన్ యశ్వంత్ ను

## సన్మానించిన గ్రామస్తులు, అధికారులు

**ప్రజా గొంతుక /ఇనుగుర్తి లిఅక్టోబర్ /2**



ఇనుగుర్తి పట్టన లైన్మెన్ యశ్వంత్ ను స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, మరియు గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామం లో విద్యుత్ సమస్యలు లేకుండా, గతనెల వచ్చిన వరదల సమయంలో చాలా వేగంగా స్పందించి విద్యుత్ సమస్య లేకుండా అంకిత భావంతో పనిచేసిన లైన్ మెన్ యశ్వంత్ ను గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, మరియు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందీ వచ్చినా వెంటనే యశ్వంత్ స్పందించి సమస్య పరిష్కారం చేస్తాడని తెలిపారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ.... ఈ గ్రామస్తుల ప్రేమ వెలకట్టలేనిది అని ఈ గుర్తింపుతో తనపై ఇంకా బాధ్యత పెరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్, తాజా మాజీ సర్పంచ్ రామ్మూర్తి, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో శాంతియుతంగా పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యన్ని అందించిన మహనీయులు జాతిపిత మహాత్మా గాంధీ అని రామారావు అన్నారు గాంధీజీ 155 వ జయంతి సందర్భంగా గాంధి చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే స్వాతంత్ర సమరయోధులు భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ 120 వ జయంతి సందర్భంగా లాల్ బహుదూర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. జై జవాన్ జై కిసాన్ నినాదంతో సైనిక పరంగా వ్యవసాయపరంగా పటిష్ట పరిచిన దార్శనికుడు అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్, కిరణ్, మహేష్, గోపాల్ రెడ్డి, సాయి, రమేష్, రాజబాబు, రవికుమార్, రమేష్, ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడ్రన్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



ఏకలవ్య మోడ్రన్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సింగరేణి మండలం రెలికాయలపల్లి గ్రామం ఖమ్మం జిల్లా నందు నూతనంగా నిర్మించిన ఏకలవ్య మోడ్రన్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన గౌరవ వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.వైరా నియోజకవర్గం సింగరేణి మండలంలో గిరిజన విద్యార్థుల అభివృద్ధికి కోసం నిర్మించిన ఏకలవ్య మోడ్రన్ రెసిడెన్షియల్ పాఠశాల ఇక్కడ నిర్మించడం గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారి జీవితాలలో వెలుగు దిద్దే విషయంలో ఇక్కడ వున్న ఉపాధ్యాయులు కృషి చెయ్యాలని అన్నారు.

# నిరుద్యోగత రూపు మాపడమే లక్ష్యం ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ

**//ప్రజాగొంతుక న్యూస్// ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి//అక్టోబర్ 3//**



మంచిర్యాల పట్టణం లోని ప్రధాన గ్రంథాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విన్నర్స్ పబ్లికేషన్ అడ్వైజర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ పాల్గొని గ్రూప్ 1, గ్రూప్ 2, , గ్రూప్ 3, మరియు గ్రూప్ 4 పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు 250 పోటీ పరీక్షల పుస్తకాలను అందజేసాడు. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ విద్యార్థులు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. అలాగే భవిష్యత్తులో ఉద్యోగాల రూపాకల్పనకు తాను జాబ్ క్యాలెండర్ సక్రమంగా ఉండే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే తాను ఎమ్మెల్సీగా బరిలో ఉంటానని చెప్పారు. విద్యార్థులందరి నుండి మంచి స్పందన లభించింది అలాగే ఈరోజు ప్రభుత్వ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొట్టే నటేశ్వర్, బోడకుంట నవీన్, నిహాల్, మరియి ముత్యం సుధాకర్ లు పాల్గొన్నారు. తధనంతరం మరొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల ముఖేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ ను ఘనముగా శాలువా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాది గాజుల రాజేష్ గౌడ్, రిటైర్డ్ సీఐ రాజమౌళి గౌడ్, మరియు న్యాయవాది కొట్టే నటేష్ లు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా పోటీ చేయాలనుకునే ఆశావాహులకు

# గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 02.24.



ఇది వరకు సర్పంచ్ గా పోటీ చేయాలను కుంటే ఇద్దరు పిల్లలు మించి ఉండకూడదు.ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులనే నిబంధన ఉండేది.కానీ ప్రస్తుత కాంగ్రెస్,రేవంత్ ప్రభుత్వం ఆ నిబంధనను తొలగిస్తూ ముగ్గురు లేదా ఆపై ఎంత మంది పిల్లలున్నా కూడా సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి అర్హులు అంటూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ముగ్గురు పిల్లలు ఉండి సర్పంచ్ గా పోటీ చేయాలనే వారికి ఊరట కల్పించింది రాష్ట్ర ప్రభుత్వం.

# సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2కె రన్...!

నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా మారథన్.
జెండా ఊపి ప్రారంభించిన హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల్ గౌడ్.
మున్సిపల్ ఛైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




సాహితి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు బుధవారం హుజురాబాద్ పట్టణంలో నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా అవేర్నెస్ కార్యక్రమం 2కె రన్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్,పట్టణ సీఐ తిరుమల్ గౌడ్ జండా ఊపి మారథన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకుని జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారని అటువంటి యువతను మంచి మార్గాలు నడపడం కోసం సాహితి ఫౌండేషన్ చేస్తున్నటువంటి కృషి అభినందనీయమని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి కుటుంబాలకు ఆసరాగా లేకుండా పోతున్నారని సమాజాన్ని రక్షించాల్సిన విద్యార్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అటువంటి యువతకు మార్గదర్శకంగా సాహితి ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా%తీ% టూకే రన్ లో గెలుపొందిన సభ్యులకు ఫౌండేషన్ కోఆర్డినేటర్లు మెమొంటో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,సాహితి ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొలిపాక రమేష్, ఫౌండేషన్ కోఆర్డినేటర్లు ఏనుగు మహిపాల్ రెడ్డి, కొండం శ్రీధర్ రెడ్డి, సంతోష్, మహమ్మద్ అంకుష్, కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి, మహేష్, ప్రశాంత్, 200 మంది వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భారతదేశానికి పరాయి పాలన నుండి విముక్తి చేసిన

# మహనీయుడు మహాత్మా గాంధీ

/పర్నె శివారెడ్డి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జనసేన పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లక్కారంలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి మాట్లాడుతూ మనం ఇలా స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం అంటే దానికి కారణం ఎందరో మహనుభావుల బలిదాన త్యాగ ఫలితమేనన్నారు.

సత్యాగ్రహమే మార్గంగా, అహింసే ఆయుధంగా మలిచి భారతదేశానికి పరాయి పాలన నుండి విముక్తి కలిగించిన మహనీయుడు, స్ఫూర్తిప్రదాత మహాత్మా గాంధీ అని ఆ మహనుభావుని జయంతి సందర్భంగా జనసేన పార్టీ తరపున ఘననివాళులు అర్పించటం బాధ్యతాయుతమైనది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి , బత్తిని గణేష్, బంగారు అంజి, అంతటి లోకేష్, చెరుకు లింగస్వామి, వెన్ను శివరాం , సరికొండ సంజు, వెంకటేష్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులందరికి ఎంగిలి పూల

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు.

తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్.



పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని చందాయి పేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ ఆకాంక్షించారు.తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అన్నారు.ఎంగిలిపూల నుంచి సద్దుల బతుకమ్మ వరకూ అందరూ కలిసి పండుగను జరుపుకోవాలన్నారు.గ్రామ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,వారి కష్టాలను తొలగించాలని గౌరమ్మను తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ ప్రార్థించారు.

# స్వాతంత్రం కోసం మహాత్ముడు

# చేసిన సేవలు మరువలేనివి.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్.-వావిలాల ఖాదీ గ్రామద్యోగ ప్రతిష్ట సంస్థ సందర్శన. నిర్వహుకులతో కలిసి రాట్నం మీద నూలువడికిన ప్రణవ్.
మహాత్ముడి స్మరణలో ప్రణవ్..
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయడానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బ్రిటిష్ పాలకుల నుండి విముక్తికొరకు,సత్యమార్గంలో గాంధీ చేసిన సేవలు మరువలేనివనీ అన్నారు.అనంతరం జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల గ్రామములో గల వావిలాల ఖాదీ గ్రామద్యోగ్ ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనీ,కార్మికులతో కలిసి రాట్నం మీద నూలు వడికారు.ఈ సందర్భంగా నిర్వహుకులు ప్రణవ్ కు స్వాగతం పలికారు.ప్రతీ ఏటా నిర్వహించే అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు.గాంధీ ద్వారా నెలకొల్పబడిన ఈ ఖాదీ బండార్ సంస్థ 1929లో ప్రారంభమై,1983లో మెట్ పల్లి నుండి విడిపోయి సొంత సంస్థాగా ఏర్పడిందనీ,తొలిసారిగా ఏర్పడిన ఈ సంస్థకు మాజీ ప్రధాని పివి నరసింహ రావు చైర్మన్ గా కొనసాగారు.తదనంతరం వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావ్ సుదీర్ఘ కాలంగా చైర్మన్ గా కొనసాగారనీ,ఖాదీ కమిషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఈ సంస్థ అభివృద్ధికి రాజేశ్వర్ రావు దోహదపడ్డారనీ తెలిపారు.ప్రజల్లోకి ఖాదీ యొక్క విశిష్టతను గ్రామ గ్రామాన తెలుసుకోవడానికి అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం చేస్తారని నిర్వాహకులు తెలిపారు.తనుగుల...ఆరు గ్రామాలకు సంబంధించిన తనుగుల చెరువు ప్రణవ్ సందర్శించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పూర్తిగా దగ్ధం అయ్యిందని గ్రామస్తులు తెలుపగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.రైతులకు సంబంధించిన విషయం కాబట్టి ఎలాంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రణవ్ కోరారు.

# టీపీసీసీ నిర్ణయం హర్షణీయం

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్
ప్రజాగొంతుక కామారెడ్డి,ప్రతినిధి /బీబీపేట్, అక్టోబర్బీ02



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రజా సమస్యలు తీర్చేందుకు కాంగ్రెస్ శ్రేణులను కలిసేందుకు వారానికి రెండు రోజులపాటు తెలంగాణ మంత్రులు గాంధీభవన్ లో ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు టీపీసీసీ నిర్ణయం తీసుకోవడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యం నిర్మించే లక్ష్యంగా ఎవరికి ఏ సమస్య వచ్చిన డైరెక్ట్ గా మంత్రిని కలసి సమస్యలు చెప్పుకునే విధంగా పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యకర్తలకు అండగా ఉండే విధంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు ప్రజా పాలన కార్యకర్తల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే పార్టీకి,ప్రభుత్వానికి విలువ పెరుగుతుందన్నారు మంత్రులు ప్రజలతో,కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించడంతో పాటు వారు అందించే ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను పరిష్కరించడమే దీనికి నిదర్శనమన్నారు ప్రజా పాలన అందించే దిశగా గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# ఘనంగా మహాత్మా గాంధీ

# జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్మా గాంధీ అమూల్యమైన సేవలను గురించి కొనియాడారు.అనంతరం ఇటీవల దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన తగుళ్ల సర్వయ్య యాదవ్ ను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చనమల్ల జగదీశ్వర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ చనమల్ల యాదవ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెలుగు యాదయ్య, యువజన అధ్యక్షుడు కమతం జగదీశ్వర్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న,మండల నాయకులు తగుళ్ల యాదయ్య,వెంకటయ్య, జాల పెద్ద సత్తయ్య,కన్నెబోయిన సత్తయ్య,బొమ్ము శ్రీనివాస్ యాదవ్,నకినమోని సతీష్,హరి కృష్ణ,సీత భగవంతు,జాల నరసింహ కొండమీది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జయంతి వేడుకలు.

ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఆధ్వర్యంలో,



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం రోజున ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఆ మహనీయునికి పూలమాలవేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే ఆ మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పిల్లుట్ల గ్రామంలో అరటి పండ్లు పంచడం జరిగింది.అలాగే కీర్తిశేషులు బండారి నర్సింగరావు మన గ్రామంలో శాంతి మార్గాన్ని చూపాలని గాంధీ విగ్రహాన్ని స్థాపించడం జరిగింది. వారు చూపించిన శాంతి మార్గాన్ని శాంతి యుతంగా కొనసాగిస్తామని బండారి గంగాధర్ ప్రసంగించడం జరిగింది.కావున వారి కుటుంబానికి గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెస్త కిష్టయ్య, బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, గుర్రాల బాలేష్ గారు. బుర్ర మురళి గౌడ్,బాచుంపల్లి నర్సింలు, పెద్దపులి సతీష్,గాండ్ల ఆంజనేయులు,గుర్రాల గణేష్, పెద్దపులి కిష్టయ్య,తలారి హనుమంతు గారు. బండారి సాయి కిరణ్,బండారి శ్రీనివాస్, గొల్ల స్వామి, దినేష్ రెడ్డి, పిల్లి సుధాకర్, కమ్మరి వినయ్, జోగు రాములు, గుల్లయ్య గారి రవి, బండారి సాయి కిరణ్,దాసరి పోచయ్య, పెద్దపులి మహేష్, గుర్రాల భూపాల్, భవిన్ రెడ్డి, పిల్లి మణికంఠ తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్వచ్ఛత దేశ ఆరోగ్య రక్షత కార్యక్రమం

జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు రామవరం పరిరక్షణ కమిటీ ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )అక్టోబర్ 2



/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రామవరం పరిరక్షణ కమిటీ దేశ ప్రగతిలో నేను సైతం కార్యక్రమం లో భాగంగా మాత శిశువు ఆసుపత్రి రామవరం లో స్వచ్ఛత దేశ ఆరోగ్య రక్షత కార్యక్రమాన్ని గాంధీ జయంతి లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి ప్రాంగణంలో వ్యర్థ పదార్థాలు, పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ కవర్లు, తొలగించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించి ఆవరణంలో మొక్కలు ఒక ప్రణాళికతో పెట్టాలని ప్రజాధనం వృధా కాకుండా చూడాలని మొక్కల వెంకటయ్య కి సూచించారు వారి పర్యవేక్షణలో మున్సిపల్ అధికారులు ప్రణాళిక తయారు చేసి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టమన్నారు రామవరం పరిరక్షణ కమిటీ ఆశించిన విధంగానే కలెక్టర్ ప్రణాళిక ఉండడం కమిటీ సభ్యులు ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య, నాగ సీతారాములు, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ దస్తగిరి ,మొక్కల రాజశేఖర్, హరిత దీక్ష వ్యవస్థాపకులు లగడపాటి రమేష్, జిల్లా అధికారి సంజీవ్ రావు , వద్దూరి హరిబాబు, కమిటీ ఆర్గనైజర్ రాజ్ కుమార్ ,మొహమ్మద్ అమన్, రజత్ కుమార్, రాజు ,అష్రఫ్, ఆఫ్తాబ్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జీవనం గురించి మనం చిన్నప్పటి నుంచి చదువుతున్నామని అన్నారు. నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని , గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. అనంతరం మహాత్మ గాంధీ స్మారక నిధి వారు రూపొందించిన మహాత్మ గాంధీ సూక్తుల పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ ప్రమోద్ కుమార్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సి. సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో సంస్థాగత సభ్యత్వ నమోదుపై సమావేశంలో పాల్గొన్న

గిరిజన మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్యు బానోత్ జ్యోతి నాయక్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్: (నాంపల్లి) హైదరాబాద్02:షేక్ షాకీర్





బిజెపి రాష్ట్ర కార్యాలయం,నాంపల్లిలో సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి రవి నాయక్ ,పాల్గొన్నారుఅదేవిధంగా గిరిజన మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ మరియు ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్టీ మోర్చా పదాధికారులు,జిల్లా అధ్యక్షులు, మరియు మెంబర్షిప్ ఇన్చార్జి లందరూ పాల్గొన్నారు.

# కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వెంకట్రాంరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కుల్ల అంజలి ఇబ్బందిల వల్ల మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మన అందరి ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి అక్షరాల 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగం, మరియు దంతాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహాత్మా గాంధీకి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:



మెదక్ జిల్లా.మండల కేంద్రమైన శివంపేటలో గాంధీ జయంతి పురస్కరించుకొని మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిన కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్ బిస్కుందు అంజయ్య. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గౌరీ శంకర్,వెంకటేష్, కృష్ణ, మైనారిటీ నాయకుడు దావుద్,ప్రభు లింగం గౌడ్ ,నాగేష్, విక్రమ్, రాజు గౌడ్,ఇస్తారి శ్రీనివాస్, షేకలి, నరసింహులు గౌడ్,సోను, శోభన్ గౌడ్,ఆంజనేయులు, వెంకటేష్,ముత్యాలు, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజయంతిసందర్భంగాఘననివాళలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో మన జాతిపిత గాంధీ జి విగ్రహానికి స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పెద్దపులి రవి , మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ , గ్రామ బిజెపి అధ్యక్షులు బొందిల శ్రీనివాసు, గుర్రాల అంజనియులు , బాసంపల్లి శ్రీధర్ , గులయ్యగారి రాజు గారు, గుల్లయ్య గారి శ్రీనివాస్ , చాకలి నరసింహులు , మ్యాదరి నరహరి , గంటాల నరసింహారెడ్డి , గాండ్ల సతీష్ , శ్యామ్ గారు, జింక వెంకటేశం. బబ్బురి మహేష్ , గాడ్ల మైపల్ , గుల్లయ్య గారి కార్తీక్, కుమ్మరి లోకేష్, పెద్దపులి గౌతమ్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:

మెదక్ జిల్లా. శివంపేట మండల పరిధిలోని గుడూరు గ్రామంలోని పార్వతి సమేత సోమేశ్వర పురాతన ఆలయంలో ఈ నెల 3 నుంచి 12 వరకు తొమ్మిది రోజులపాటు శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారి పురోహితులు శాస్త్రుల రాజశేఖర్ శర్మ తెలిపారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రుద్రంపూర్గ్రామపంచాయతీలోగ్రామసభ

**ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) అక్టోబర్ 2/**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్ సత్యనారాయణ అధ్యక్షతన 2024 సెప్టెంబర్ 2, బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు 2025-26 సంవత్సరానికి గాను పనులు గుర్తించుటకు ప్రణాళిక రూపొందించుటకు గాను గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి ముందుగా గ్రామపంచాయతీ ఆదాయ వ్యయాలను సభకు వివరించడం జరిగింది. అంతేకాకుండా రెండు నెలల్లో చేసినటువంటి కార్యక్రమాలను వివరించడం జరిగింది. గ్రామస్తులు కుక్కలు కోతులు బెడదను నివారించడానికి తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆవులు, ఎర్రగడ్డ లో పందుల పెంపకం దారులకు నోటీసులు జారీ చేయాలని , ఆర్టీసీ బస్సు రుద్రంపూర్ గ్రామానికి రావాలని, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గల మినరల్ వాటర్ ప్లాంట్ వినియోగంలోకి తీసుకోవాలని , ఎర్రగడ్డ హెల్త్ సబ్ సెంటర్ యొక్క సిమెంట్ లెవెలెంగ్ వర్క్ నాణ్యత పాటించలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,నిరుద్యోగులకు డి ఆర్ డి ఏ నుండి నైపుణ్య శిక్షణ, అంతేకాకుండా మిషన్ భగీరథ, విద్యుత్, అంగన్వాడీ, డ్రెయినేజీ సమస్య, మెయిన్ రోడ్ నందు పూర్తిగా ఎండిపోయి ఉన్న పెద్ద చెట్టును విద్యుత్ శాఖ వారి సహకారంతో తొలగించాలని, 10 రూ. నోట్లను రుద్రంపూర్ లో చలామణీ చేయడం లేదని, ఎర్రగడ్డ వద్ద సింగరేణి మిలీనియం క్వార్టర్స్ నిర్మాణం వలన త్వరలో రుద్రంపూర్ లో నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని, ... ఇలా పలు అంశాల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రత్యేకాధికారి, కె సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బి నరేంద్ర ప్రసాద్ , అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్స్, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఘననివాళులర్పించినసునీత లక్ష్మారెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి స్వగ్రామమైన గోమారం గ్రామంలోని గాంధీ విగ్రహానికి గాంధీ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సునీత లక్ష్మారెడ్డి. స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ చేసినటువంటి ఉద్యమ పోరాటాలను, అహింస మార్గాలను స్మరించుకోవడం జరిగింది. స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాటి హనుమంత రెడ్డి, బిక్షపతి రెడ్డి,రాకేష్ రెడ్డి, శైలేందర్ గౌడ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన జానకి రామ్



**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డిని ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కుల్కచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి అంచలంచెలుగా ఎదిగి రాజకీయ రంగంలో ఒక ఉన్నత స్థానాన్ని పొందడం అభినందనీయమని కొనియాడారు. మీ సమక్షంలో తాండూరు పట్టణము మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని అన్నారు. తర్వాత డిసిసిబి డైరెక్టర్ స్థానిక సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్యను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాంలాల్, సొసైటీ డైరెక్టర్ కటికే నర్సిములు, మల్కయ్య తదితరులు ఉన్నారు.

# స్థానికసంస్థలఎన్నికలకు సంతానం నిబంధన ఎత్తివేత.




ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

పంచాయతీరాజ్,సంస్థలఎన్నికల్లోపోటీచేయడానికిఇప్పటిదాకాఉన్న ఇద్దరుపిల్లల,నిబంధనను ఎత్తివేయనన్నట్లు ప్రభుత్వవర్గాలసమాచారం. ఇక నుంచి ఎంతమంది పిల్లలు ఉన్న వారైనా సర్పంచులు,వార్డుసభ్యులు,ఎంపీటీసీలు,జెడ్పీటీసీలుగాపోటీచేయొచ్చు. ఈమేరకుపంచాయతీరాజ్,చట్టానికిసవరణ చేయనున్నారు. ఈ మేరకు బిల్లు కూడా సిద్ధమైంది. ఇప్పట్లోశాసనసభసమావేశాలులేకపోవడంతోదీన్నిఆర్డినెన్సురూపంలోతీసుకురానున్నారు. 2019లోమున్సిపాలిటీల ఎన్నికలు జరిగినపుడుమున్సిపల్ చట్టాన్ని సవరించి ఆ ఎన్నికల్లో పోటీ చేసిన వాళ్లకుసంతానంపరిమితినిబంధనప్రభుత్వం ఎత్తేసింది. ఇప్పుడుపంచాయతీరాజ్ సంస్థలకు కూడా ఆ నిబంధననుఎత్తేస్తున్నారు. 1995కు ముందు స్థానిక సంస్థలఎన్నికల్లో పోటీ చేసేవారికిసంతాన పరిమితి నిబంధన లేదు. 1995లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన చట్టంలో ఇద్దరు పిల్లలనిబంధనచేర్చారు

# రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన, ఫ్వార్వార్డ్ చేసిన జైలుకే

## పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,



**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. రామగుండము పోలీస్ కమీషనరేట్ లో కొంతమంది ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్, యూట్యూబ్, ఇతర సోషల్ మీడియాలను వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్‌గా చేసుకుని కొందరు, దేవుళ్ళకు సంబంధించి కొందరు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్‌గా చేసుకుని మరికొందరు పోస్టులు పెడుతున్నారు. కొంతమంది వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని ప్రతి గ్రూపులలో ప్రజలను ధర్నాలు, రాస్తారోకోలు, గొడవలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే విధంగా గుమ్మికుడి వర్గ పోరును రెచ్చగొట్టే విధంగా సందేశాలు పంపడం వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఓ వర్గాన్ని, వ్యక్తులను కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాంటి వారికి జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా మత ఘర్షణల కలిగేలాగా, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై, మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని , లేనిపోని అబద్దపు పుకార్లను సృష్టించె వారిపై 24%ఇ%7 నిరంతరం రామగుండము పోలీస్ కమీషనరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ "సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ " (ఎస్ఎంటిసి) ద్వారా సోషల్ మీడియా పోస్ట్ లపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. కొందరు ఐపీ అడ్రస్ లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతమంది వారి వ్యక్తిగత సోషల్ మీడియా ప్రొఫైల్ డిపిలుగా చట్ట విరుద్ధంగా మారణాయుధాలతో కూడిన ఫోటోలను పెట్టుకోవడం జరుగుతుందని వాటిని వెంటనే తొలగించాలని అని సిపి హెచ్చరించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



**ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయములో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జీ గౌరవ జువ్వాడి నర్సింగ్ రావు మరియు మార్కెట్ కమిటి చైర్మన్ పన్నాల అంజిరెడ్డి పూలమాల వేసి గాంధీ చేసిన సేవలను స్మరించుకొని జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్ మరియు పాలకవర్గ సభ్యులు శ్రీరాముల అమరెందర్, పల్లపు రాజు,పొతుగంటి వెంక గౌడ్, దోడ బాపురెడ్డి, జక్కుల రాజం, అబ్దుల్ వాసిద్, మోహ్డా అయ్యుబ్ మరియు కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్,ఆడెపు మధు, బెజ్జారపు శ్రీనివాస్,ఆవునూరి కాశిరెడ్డి, పల్లపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కుల రహిత సమాజమే కెవిపిఎస్ లక్ష్యం

మండల కేంద్రంలో ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకల
కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపు
ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్





బోనకల్ మండల కేంద్రంలో (కెవిపిఎస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కమిటీ సమావేశం బుధవారం మంద సత్యానందం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, మాట్లాడుతూ. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలను ఈనెల 2 నుండి 5వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1998 అక్టోబర్ 2న కెవిపిఎస్ ఏర్పడి 26 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుండి 5 వరకు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ జెండా ఆవిష్కరించారు. సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నిర్వహించిందని జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని, స్మశాన వాటికల 1235 జీవోలను సాధించిందని. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ ఎట్రా చట్టాన్ని పటిష్టంగా అమలుకై పోరాడుతున్నదని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారుల, డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటుతున్న నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష విలయతాండమవుతుందని, వీటిని అరికట్టాల్సినటువంటి పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ సీనియర్ నాయకులు యేసుపోగు బాబు,ఉప్పర శ్రీను, జాన్ సైమన్, మాజీ ఎంపీటీసీ తల్లూరి బాబు, పేరాబత్తిని ప్రకాష్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, పెద్ద ప్రోలు రామారావు, మిరియాల వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ పనులలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు కార్మికులకు సన్మానం

**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల**





కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున కోరుట్ల పట్టణం లో పారిశుద్ధ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కనూరి కిరణ్ కుమార్, బొల్లె నరేష్, చిట్యాల బుచ్చమ్మ, రాగుల భాగ్య,వావిలాల కనకతార లను ఉత్తమ పనితీరు కనబరిచినందుకు శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిట్యాల శ్రీనివాస్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శివకుమార్,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అహింసే ఆయుధం... అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,



**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జయంతి వేడుకలను బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ,పోలీస్ అధికారులు గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని, గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు. 2ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ లు అనిల్, శ్రావణి, పోచలింగం, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాపూజీ శాస్త్రీజీలకు ఘన నివాళులు అర్పించిన జువ్వాడి కృష్ణారావు



**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల**

భారత జాతిపిత పూజ్య బాపూజీ దివంగత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి ఉత్సవాలను కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని గాంధీ రోడ్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అంతకు ముందు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రిలకు పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ జిల్లాకాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి కంది బుచ్చిరెడ్డి కృష్ణ ప్రసాద్ చింత రూపలత అశోక్ ఖయ్యూం వసీం నజ్జు పోతుగంటి శంకర్ గౌడ్ రిజ్వాన్ పాల్గొన్నారు

# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం పోషణ్ మహా 24 ను కట్టుదిట్టంగా అమలు.... రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు




**ప్రజా గొంతుక న్యూస్/ మంథని/ అక్టోబర్ 2**

పోషక లోపం పిల్లల బాలామృతం ప్లస్ తప్పనిసరిగా అందించాలిఅంగన్వాడీ టీచర్లకు, సహాయకులకు ప్రత్యేక మెడకల్ క్యాంపు నిర్వహణశివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పోషన్ మహా 2024 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రిఆరోగ్యవంతమైన పిల్లల కోసం పోషణ్ మహా 24 ను కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం మంథనిలోనే శివ కిరణ్ గార్డెన్స్ లో శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పోషన్ మహా 2024 ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంత్రి డి. శ్రీధర్ బాబు పాల్గొన్నారు.పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా శివ కిరణ్లో గార్డెన్ లో ఏర్పాటు చేసిన అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతం, మొదలగు కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరాల వయసు వరకు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్య వంతమైన పిల్లలు తయారవుతారని అన్నారు. పిల్లలకు మంచి పోషకాలు అందించాలని లక్ష్యంతో భారత ప్రభుత్వం పోషణ్ మహా-24 కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలోని అర్బన్ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ మహిళలకు సేవలు అందిస్తున్న అంగన్వాడి టీచర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల అమలులో అంగన్వాడి టీచర్లు సహాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారని మంత్రి తెలిపారు. కరోనా సమయంలో దేశమంతా లాక్ డౌన్ నిర్వహించినప్పటికీ క్షేత్రస్థాయిలో కరోనా మహామ్మారి , దీని పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారని తెలిపారు. రాబోయే రోజులలో అంగన్వాడీ టీచర్లకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఐసిడిఎస్ లో జిల్లాలో ఎక్కడైనా అంగన్వాడీ టీచర్లు సహాయకుల పోస్టులు ఖాళీ ఉంటే వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంగన్వాడి భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం నాణ్యతలో ఎక్కడా లోపం జరగవద్దని, అందరికీ పౌష్టికాహారం సమగ్రంగా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సిడిపిఓ లను ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లకు, సహాయకుల ఆరోగ్య పరిస్థితులు చెక్ చేసేందుకు మెడికల్ క్యాంపు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ ను కోరారు. పౌష్టికాహారం ప్రాముఖ్యత పై సదస్సుల నిర్వహణ, ఎటువంటి ఆహారంలో ఏ పోషకాలు ఉంటాయి, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...అంగన్ వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయని, కర దీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన అందించాలని అన్నారు. ప్రతి రోజు అంగన్ వాడి కేంద్రాలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బోధన జరగాలని అన్నారు.ప్రతి బుధవారం పోషక లోపం ఉన్న పిల్లల తల్లి తండ్రులతో పిల్లల అందించాల్సిన పోషకాహారం, పాటించాల్సిన శుభ్రత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల జాబితా ఉంటే సేకరించి సమర్పించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, ప్రతి పిల్లవాడి ఎత్తు, బరువు పరిశీలించి సరైన వివరాలు నమోదు చేయాలని, పోషక లోపాలు ఉన్న పిల్లలకు బాలామృతం తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ అంగన్ వాడి టీచర్లకు సూచించారు. గర్భిణీ స్త్రీలకు అనేమియా ఉంటే అవసరమైన పోషకాహారం, మందులు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విలోచవరం అంగన్వాడీ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ తా హీ సేవ పోస్టర్ ను విడుదలచేసారు. అనంతరం స్వశక్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో లో మంత్రి గారి చేతుల మీదుగా పెరటి కోళ్లను లబ్ధి దారులకు పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికైన మైత్రి ఆటో యూనియన్ అధ్యక్షుడు మరియు డ్రైవర్ సైడ్ ఓనర్స్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్ , జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, అంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ దివస్ పురస్కారానికి ఎంపికైన కోరుట్ల మున్సిపాలిటీ

**ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల**





స్వచ్ఛభారత్ దివస్ ని పురస్కరించుకొని స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభమై 10 సంవత్సరాలు గడిచిన సందర్భంగా జరుగుతున్న పురస్కారాలకు తెలంగాణ నుంచి 4 మున్సిపాలిటీలు ఎంపికయ్యాయి. ఇందులో భాగంగా ఒకటి కోరుట్ల పట్టణం కావడం గర్వకారణమని మున్సిపల్ అధికారులు తెలిపారు .ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఢిల్లీలో బుధవారం జరిగే కార్యక్రమానికి డి .ఎం ఏ గౌతమ్ తో కలిసి చైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్ మరియు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి హాజరయ్యారు.దీని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ కి ఇక ముందు కూడా అన్ని పట్టణాలు సమర్థవంతంగా నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని, స్వచ్ఛ భారత్ మిషన్ అనేది ఇలాగే ఇకముందు కూడా కొనసాగుతుందని, ఇది అందించే పురస్కారాలను పట్టణాలు అందుకోవాలని ఆయన తెలిపారు.దీనిని ఉద్దేశించి చైర్ పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వీటికి హాజరు కావడం తమకు గర్వంగా ఉందని తెలిపారు. పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, పరిశుద్ధ కార్మికులు అందరి కృషి వల్ల కోరుట్ల పట్టణం ఈ స్థానంలో ఉందని వారందరి ధన్యవాదాలు తెలిపారు.

# దసరా పండుగకి ఉరికెళ్తున్నారా... జాగ్రత్త.. పోలీస్ వారి సూచనలు పాటించండి.పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



దసరా పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు: ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఇతరులకు అందుబాటులో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా వీల్స్ లాక్ తో, చైన్స్ తో పోల్స్, చెట్లకు లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను,వారి మొబైల్ నంబర్స్, ఆధార్ కార్డు డీటెయిల్స్ వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా పనిలో నియమించుకోవాలి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. 1000 రూపాయలకు ఆన్లైన్లో సీసీ కెమెరాలు లభిస్తున్నాయి అవి ఏర్పాటు చేసుకోవడం వలన లక్షల రూపాయల విలువైన ఆస్తులకు రక్షణ ఉంటుంది. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలి. ఇంటిముందు, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది సీపీ తెలిపారు.

# బొంపల్లి లో ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు...

**ప్రజా గొంతుక న్యూస్ దోమ కృష్ణ యాదవ్**





దోమ మండల పరిధిలోని ఎంఈఓ వెంకట్ మరియు సెక్రెటరీ మీన ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ సార్ మాట్లాడుతూ అక్టోబర్2న గాంధీజీ155వలిజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడము జరిగింది.గుజరాత్ లోని పోరుబందరులో అక్టోబరు 2, 1869లో జన్మించారు అని ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడైన గాంధీని ప్రజలు జాతిపితగా గౌరవిస్తారు అని సత్యము, అహింసలనే ఆయుధాలతో దేశానికి స్వరాజ్యం సంపాదించిన అగ్రగణ్యులు మహాత్ముడు సహాయ నిరాకరణ, సత్యాగ్రహము లాంటి విధానాలతో తెల్లవారిని గడగడలాండించిన ధీశాలి అని కొనియాడారు.అదే విదంగా లాల్ బహదూర్ శాస్త్రి కూడా స్వతంత్ర ఏర్పాటులు భాగస్వామ్య లు అయ్యారని,దేశ రెండోవ ప్రధాని గా సేవలు అందిచారు. అని శాస్త్రి ని గుర్తు చేసుకున్నారు.ఈ ఇద్దరి మహానుభావుల జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది కి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్,మాజీ ఎంపీటీసీ రాములు, ఎఫ్ ఏ వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్,బషీర్,రమేష్,ప్రభు,భాస్కర్,నరేందర్,తదితరులు

# గాంధీ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మంగపేట గ్రామం లో గాంధీజీ విగ్రహానికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశం కోసం అహింస మార్గంలో భారతదేశానికి స్వేచ్ఛ స్వతంత్రం గురించి ఆంగ్లేయులను పారదలిన సత్యహహింస మార్గంలో తన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహా గొప్ప మహాత్మా గాంధీజీ వారి అడుగుజాడల్లో పనిచేయాలని ప్రతి ఒక్కరు కూడా గాంధీజీ ఆశయ సాధనలో కొనసాగాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొరుమల్ల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు


**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల**



మేడిపల్లి మండలం పోరుమల్ల పాఠశాలలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు అందరూ కలిసి తీరొక్క పువ్వులని సేకరించి వాటితో బతుకమ్మను తయారుచేసి బతుకమ్మ పాటలతో సందడి చేశారు.విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఉపాధ్యాయులు జమున, జ్యోతి, అనూష, విజయలక్ష్మి ,కల్పన, లక్ష్మి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐని కలిసిన

బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి- బంటు కవిత ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్:02:షేక్ షాకీర్:మిర్యాలగూడ:నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పిల్లి లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బీసీ సంగం ఆధ్వర్యంలో, స్వాగతం పలకడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత,బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్,మరియు ఊట్లపల్లి మాజీ సర్పంచ్ తక్కెలపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కోర్టు లో మహాత్మా గాంధీ, శాస్త్రిజయంతివేడుకలు.

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :



జాతి పిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పుర్కరించుకుని జిల్లా కోర్టు ఆవరణలోని లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి వి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రి చిత్ర పటాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ న్యాయవాదులు ఆర్ దేవేందర్ రెడ్డి, కుసుంబ కృష్ణ రావు, రాచకొండ ప్రభాకర్, సి హెచ్ ప్రదీప్ కుమార్ రాజ్ లు మాట్లాడుతు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఏ జి పి లు కూర శ్రీనివాస్ రెడ్డి, కల్లెపల్లి లక్ష్మయ్య, సీనియర్ న్యాయవాదులు అంబటి రాజు, కొత్త ప్రకాశ్, రజనీష్, బి మల్లేశం,వడ్లూరి కృష్ణ, కొత్తకొండ శంకర్, పెరుక శ్రీనివాస్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడపడుచు లందరికి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు:: రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 2: పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్ట సుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అన్నారు.ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ అందరూ కలిసి పండుగను జరుపు కోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి కష్టాలను తొలగించాలని గౌరమ్మను మంత్రి సీతక్క ప్రార్థించారు.

# దోమ తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్




దోమ తాసిల్దార్ కార్యాలయం ఘనంగా గాంధీ జయంతి జరుపుకోవడం జరిగింది. డిప్యూటీ తాసిల్దారు. నర్సింలు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి. యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాత, సత్యాగ్రహమే ఆయుధంగా పోరాడి. భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నర్సింలు. శివ కుమార్ రెడ్డి. లింగయ్య. తాసిల్దార్ ఆఫీస్ బృందం నివాళులర్పించారు....

## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన తహశీల్దార్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:



మెదక్ జిల్లా.శివంపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ జయంతిసందర్భంగా తహశీల్దార్ కమలాద్రి గాంధీ చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.జాతిపిత మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గంలోనేప్రతి ఒక్కరు నడవాలి అన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐకిషన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:



మెదక్ జిల్లా. శివంపేట మండలం గోమారం గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి గోమారం గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాంతియుత మార్గంలో భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానీయుడు మహాత్మా గాంధీ అని ఆమె అన్నారు. యువత గాంధీ మార్గంలో నడవాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకిటి హనుమంత రెడ్డి, బిక్షపతి రెడ్డి, రాజేష్ రెడ్డి, శైలేందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతాన్ పల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన అంజలి వయసు 21 వివాహిత తమ ఇంటి పక్కన ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తున్న అంజలి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## జీవాల పెంపు రైతులకు అదనపు ఆదాయం

పశు విద్యాధికారి రామకృష్ణ
ప్రజా గొంతుక అక్టోబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల పశువైద్యాధికారి రామకృష్ణ.మండల పరిధిలోని కంపగూడెం గ్రామంలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా రైతుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.పాడి గేదెలు ఆవులు మేకలు కోళ్ల పెంపకం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని అన్నారు.మహిళ రైతులు వ్యవసాయంతో పాటు పాడి గేదలు మేకలు కోళ్ల కోళ్లు వంటి జీవాలను పెంచడం ద్వారా పౌష్టికాహారం పొందడంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని సూచించారు.ఆసక్తి ఉన్నవారు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించడంతోపాటు బ్యాంకుల ద్వారా రుణాలను సైతం పొందవచ్చు అన్నారు.పాడి గేదలు కోళ్లకు పశువులకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ చేయించడంతోపాటు పశువైద్య శాఖ గర్భధారణ ఇంజక్షన్లను వేయించడం ద్వారా మేలు జాతి సంతతిని వృద్ధి చేయొచ్చు అని సూచించారు.ప్రభుత్వం జీవాలకు అందజేసే ఉచిత వ్యాక్సినేషన్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సాగర్,సుజాత మరియు గ్రామ మహిళా రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వెంకట్రాంరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కుల్ల అంజలి ఇబ్బందిల వల్ల మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మన అందరి ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి అక్షరాల 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగం, మరియు దంతాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహాత్మా గాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి :: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 2:జాతీపిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ. ఎస్ అన్నారు. బుధవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రం లోని గాంధీ పార్కు వద్ద ఉన్నా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,శాంతి-అహింస-సత్యాగ్రహం- ఆయుధాలుగా , సత్ మర్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గములో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. అనంతరం ములుగు ఏరియా ఆసుపత్రి లోని పేషెంట్లకు పండ్లను పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి సంబంధిత వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ జగదీష్ , వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## బాస్పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు







దోమ మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తాసిల్దార్ నర్సింలు. మహాత్మ గాంధీ చిత్రపటనికి పూలమాలవేసి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం అందించిన మహాత్మా గాంధీ సత్యమే ఆయుధంగా పోరాడిన వ్యక్తి గాంధీజీ అన్నారు. అదేవిధంగా బాచుపల్లి జిపిడిపీ ఎంపీడబ్ల్యు వర్కర్స్ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నర్సింలు. పంచాయతీ కార్యదర్శి. రవికుమార్. కుందేళ్ళ రమాకాంత్.అరవింద్ రెడ్డి. గ్రామ యువకులు పెద్ద మనుషులు పాల్గొన్నారు.....

## తెలంగాణ ఆడపడుచు లందరికి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు:: రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 2 : పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్ట సుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అన్నారు.ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ అందరూ కలిసి పండుగను జరుపు కోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి కష్టాలను తొలగించాలని గౌరమ్మను మంత్రి సీతక్క ప్రార్థించారు.

## ఓదెల తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ వేడుకలు...



**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

ఓదెల మండలం తహసీల్దార్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ బి. యాకన్న మాట్లాడుతూ,, మహాత్మా గాంధీ అహింస మార్గం ద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించారు అని అన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో భారతదేశానికి బ్రిటిష్ వారి నుండి విముక్తి కలిగించిన మహనీయుడని కొనియాడారు. గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోడు భూములకు త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలి



సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

పోడు భూములు సాగు చేసుకుంటున్న ఆదివాసి రైతులకు త్రీఫేస్ కరెంట్ సౌకర్యం కల్పించాలని సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామంలో కామ్రేడ్ శీలం కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన 18వ శాఖ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలకు కూడా రుణమాఫీ వర్తింపచేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రైతుబంధు పథకంతో ఎకరానికి 5000 రూపాయలు చొప్పున సంవత్సరానికి రెండు విడతలుగా పదివేల రూపాయలు రైతులకు అందజేసేదని ప్రస్తుత ప్రభుత్వం ఆ రైతు బంధు పథకాన్ని ఇంకా అమలు చేయకపోవడంతో తీవ్ర నిరాశ చెందుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పెనుబల్లి సీతమ్మ, శీలం రమేష్, తెల్లం భద్రయ్య, బోర్రయ్య, రామారావు, అపక నాగేశ్వరరావు, కాక కృష్ణమూర్తి, సుజాత, నాగేశ్వరరావు, రామకృష్ణ, సోంది లోకేష్, చలపతి, వెంకట్ రారాజు, కమల, సమ్మక్క, నాగమణి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి

### పెద్దకష్టం దాతలకోసం ఎదురుచూపులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్02:షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం రోజున:25-09-2024 నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామ ఎస్సీ కాలనీ కి చెందిన భార్య భర్తలు ముదిగొండ్ల సైదులు, బుజ్జమ్మ లకు హాలియా లోనీ మిర్యాలగూడ రోడ్డు నందు ఫేమస్ బేకరీ ఎదురుగా యాక్సిడెంట్ జరిగింది.భర్త కు కాలు విరగగా భార్య బుజ్జమ్మ హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ ప్రాణపాయ స్థితిలో ఉన్నది.వీరు నిరుపేద కుటుంబానికి చెందినవారు.నిమ్స్ హాస్పిటల్లో వారు 8,50,000 లక్షల బిల్లు ఇప్పటి వరకు వేశారు.వారు ఇప్పటివరకు 300000 ఖర్చు చేశారు ఇంకా వారికి స్థోమత లేక దాతల సహాయం కోరడం జరిగింది.మానవతా దృక్పథంతో మనమూ తలాఒక చేయివేసి ఆపదలో ఉన్న ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకుందాం.మానవ సేవయే మాధవ సేవ



సహాయం చేయవలసిన వారు
గూగుల్ పే: ముదిగొండ్ల శేఖర్
90103 01717
ఫోన్ పే:
ముదిగొండ శేఖర్
90103 01717:సహాయం చేయగలరని ప్రార్థన

## మంత్రి సురేఖ కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కండిస్తున్నాము.



నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి.

మెదక్ జిల్లా. శివంపేట మండలం, గోమారం గ్రామంలోని తన స్వగృహంలో పత్రికా ప్రకటనలో తనపై ట్రోల్ ని ఒక మహిళగా కండి%శీ%చినాము. కానీ వారు ఈ రోజు సినీ ఇండస్ట్రీలో ఉన్న మహిళపై చేసిన కామెంట్స్ త్రివమైనవి . ఒక మహిళగా ఇంకొక్క మహిళను కించపరిచేలా మాట్లాడడం బాధాకరం. ఒక మంత్రిగా దిగజారి మాట్లడడం మంచిది కాదు. మహిళగా ఎవరో ట్రోల్ చేస్తే కేటీర్ ను ఆపాదించడం , వ్యక్తిగతంగా దూషించడం సరికాదు . మరి కొండ సురేఖ గారి వ్యాఖ్యలు వల్ల కేటీర్ కుటుంబ సభ్యులు ఎంత బాధపడి ఉంటారు. మహిళలుగా రేవంత్ రెడ్డి మమ్మలిని కమెంట్ చేసినప్పుడు మేము మహిళలమన్న విషయమ మరిచారా. నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యురాలు వాకిటి సునితా లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, వాకిటి హనుమంతరెడ్డి,శ్రీశైలం యాదవ్, నర్సారెడ్డి, రాకేష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

వాసవి క్లబ్ కపుల్స్ సూర్యాపేట

ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య సందర్భంగా కీర్తిశేషులు బుద్ధా మంగయ్య జ్ఞాపకార్థం స్థానిక కూరగాయల మార్కెట్ నందు 300 మందికి శివ సాయి మార్కెటింగ్ ప్రొ"బుద్ధా.శ్రావణ్ కుమార్ గుప్త, బుద్ధా.శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. వాసవి క్లబ్ ఫార్మేషన్ డే సందర్భంగా పూర్వ గవర్నర్లు సింగిరికొండ,రవీందర్,బండారు.సత్యనారాయణ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వి104ఏ గవర్నర్ రాచర్ల కమలాకర్ ,ఐపిసి చల్లా లక్ష్మీకాంత్, వెంపటి శబరినాథ్, ఆర్సీ మిట్టపల్లి రమేష్,జడ్సీ తొణుకునూరి సంతోష్ , వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బుద్దా.శ్రీనివాస్ గుప్తా ,బికుమళ్ళ.కృష్ణ ,వంగవీటి రమేష్, బుద్ధా.భాను తేజ, తెరటిపల్లి.సతీష్ తదితరులు పాల్గొన్నారు

## పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో గాంధీజీకి చిన్నారుల ఘన నివాళులు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్దకొట్టిముక్కుల గ్రామంలో మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని చిన్నారులు ఆయన విగ్రహానికి నివాళు లర్పించారు. గాంధీజీ శాంతి మార్గం, ఈ చిన్నారులకు ఆదర్శం కావాలని, సత్యం,శాంతి, హై హింస అలవర్చే గుణం పునాదులుగా నీటి నుంచి అలవర్చుకోవాలని కోరుతున్నారు. చిన్నారులు గాంధీ జయంతిని ఒక పండుగ భావించి ఆనందంతో పాల్గొని మహాత్మా గాంధీ కి నివాళులు అర్పించడంలో స్థానికుల చూపు చిన్నారుల వైపు తిప్పుకునేలా చేశారు.

# జాతిపిత గాంధీకి ఘన నివాళులు

**ప్రజా గొంతుక/**
**బచ్చన్నపేట మండలం**



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మా చారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అహింస ఆయుధంతో భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సహాయ నిరాకరణ, దండి ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి ఎన్నో మహత్తర ఉద్యమాలను ఆయన నాయకత్వం వహించాడని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశంలో శాంతియుతంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది



మందిని సమీకరించాడని అన్నారు. స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటంలో సత్యం, స్వావలంబన దిశగా గాంధీ చూపిన మార్గం అనునిత్యం ఆచరణీయమైనది అన్నారు. అహింసా ప్రతిఘటనతో దేశంలోని భిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను ఏకం చేసింది గాంధీ గారని అన్నారు. అతని నాయకత్వం ఆంగ్లేయుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పౌర హక్కులు, సామాజిక న్యాయం కోసం జరుగుతున్న అనేక ఉద్యమాలకు ప్రేరణనిచ్చింది అన్నారు. నేడు మహాత్మ గాంధీని ప్రపంచవ్యాప్తంగా శాంతి, కలగాలని ధైర్యాలకు ప్రతీకగా ప్రజలంతా చూస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బాలకిషన్ గౌడ్, అల్వాల ఎల్లయ్య, మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లా సందీప్, ఆముదాల మల్లారెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, గుర్రపు బాలరాజు, జ్యోతి భాస్కర్, ఎద్దు హరీష్, మోహన్ రెడ్డి , నర్రా మహేందర్ రెడ్డి, ఆగయ్య, నేల రమేష్, దేవరకొండ రమేష్ , కొండా హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

**ప్రజా గొంతుక ప్రతినిధి :**
**శాయంపేట అక్టోబర్ 02**



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నూలు పోగు దండ వేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ నివాళులర్పించారు ఈ సందర్భంగా శాయంపేట మాజీ ఉప సర్పంచ్ మరియు ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం మాట్లాడుతూ మహాత్మా గాంధీ మానవాళికి మానవత్వం నేర్పిన మహనీయుడు సత్యమే ఆయుదంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మారేపల్లి మోహన్ ,ధైనంపల్లి కరణ్ బాబు, గ్రామపార్టీ అధ్యక్షులు గాజే రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ ధైనంపల్లి సుమన్ పాల్గొన్నారు.

# శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

## షేక్ అబ్దుల్ అజీజ్ కు సన్మానం.

**తెలంగాణ రాష్ట్ర శివసేన ప్రధాన కార్యదర్శి గోకగర్ సుధాకర్ ఆధ్వర్యంలో,**

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:**

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నూతనంగా ఎన్నికైన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ను ఘనంగా శాలువాతో సన్మానించి, స్వీట్లు పంచి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా షేక్ అబ్దుల్ అజీజ్ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర శివసేన ప్రధాన కార్యదర్శి గోకగర్ సుధాకర్. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, ఉపాధ్యక్షులు బాసంపల్లి నరసింహులు గౌడ్, రాజపేట నాగేష్,ప్రచార కార్యదర్శి సానే ఆనంద్,కోశాధికారి షబ్బీర్, సలహాదారుడు సంతోష్ కుమార్, ఎండి.ఖాదిర్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, శెట్టిపల్లి వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహాత్ముడికి ఘన నివాళులు



**మహాత్మా గాంధీ విగ్రహానికి దండ వేస్తున్న మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి**



**తమ్మడపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహానికి శాలువతో సత్కారం**

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

**ప్రజా గొంతుక ప్రతినిధి :**
**(అక్టోబర్2) సూర్యాపేట:**



బ్రిటిష్ వలస పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి కొరకు అహింసా, సత్యాగ్రహం, శాంతియుత, పద్ధతుల ద్వారా భారతదేశ స్వాతంత్ర్యం సముపార్జన కొరకు అహర్నిశలు కృషి చేసిన ఘనత జాతిపిత మహాత్మా గాంధీ కి దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. గాంధీ జయంతి



సందర్భంగా జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు, ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి బుధవారం పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సహాయ నిరాకరణ ఉద్యమం నుంచి క్విట్ ఇండియా ఉద్యమం వరకు బ్రిటిష్ వారిపై ఎదురొడ్డి పోరాడే విధంగా విజయమో వీర స్వర్గమో అనే నినాదంతో బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా రెండు శతాబ్దాల వలస పాలన దాస్య శృంఖలాల పరిపాల నుంచి దేశ స్వాతంత్రం కొరకు ఐక్యంగా ఉద్యమాలు చేసిన మహనీయులని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భవాని మాత టెంపుల్ లో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్/**
**చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో భవాని మాత టెంపుల్ లో ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు చిన్నలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మలను ఏర్పాటు చేసి ఆటపాటలతో అలరించారు మొదటగా బతుకమ్మలకు పూజారుల చేత పూజలు చేయించి మహిళలు సమూహంగా ఏర్పడి బతుకమ్మలను మధ్య పెట్టి చుట్టూరా మహిళలు చిన్నలు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఆలరించారు. ఈ కార్యక్రమంలో గట్టు సరస్వతి, పరకాంతం సావిత్రమ్మ ,కొండ భాగ్యమ్మ, బింగి భాగ్యమ్మ ,పిన్నింటి కలమ్మ, చీరిక సత్తమ్మ, వరకాంతం స్వప్న ,బింగి అనిత ,సుర్కంటి పద్మమ్మ ,బింగి సర్వమ్మ, బింగి రోశమ్మ ,పిన్నింటి ఇంద్రమ్మ తదితరులు మహిళలు పాల్గొన్నారు

# పొలానికి విద్యుత్ కంచే తగిలి మృతి చెందిన గేదె.



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:**

మెదక్ జిల్లా. ఓ రైతు పొలానికి విద్యుత్ కంచె ఏర్పాటు చేసుకోవడంతో గ్రామానికి చెందిన మరో వ్యక్తి కంచెకు తగిలి మృత్యువాత పడింది. శివంపేట మండలం బిజిలిపూర్ గ్రామానికి చెందిన డప్పు నరింలు గేదె అదే గ్రామానికి చెందిన ముత్యాలు పొలంలో బుధవారం రోజున విద్యుదాఘాతం జరిగి మృతి చెందిందని బాధితులు తెలిపారు. నష్టపోయిన తమకు న్యాయం జరిగేలా ఆదుకోవాలని కోరారు.

# ఇద్దరి అందులకు వెలుగులు నింపిన... సమ్మయ్య

## - జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో



**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి**

ఓదెల నివాసి అయినా ముద్దసాని సమ్మయ్య నేత్రదానం సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం ఓదెల నివాసి ముద్దసాని సమ్మయ్య అనారోగ్యంతో మరణించగా,వారి సమీప బంధువు బోదకుంట.శంకర్ నేత్రదానం గురించి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు.వారు ఒప్పుకోవడంతో ఎల్.వి.పి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగిందని తెలిపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి రాజమ్మ భార్య స్వరూప సహకరించిన తీర్థాల కుమారు గొర్ల శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు, చంద్రమౌళి ,పృథ్వీరాజ్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# పిరంపల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పిరంపల్లి గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ 155వ, జయంతి వేడుకలను రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు రాజు, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్మా గాంధీ అమూల్యమైన సేవలను గురించి కొనియాడారు.తర్వాత గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను కొనియాడారు. వారికీ ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంజీవ్ కుమార్, యూత్ అధ్యక్షులు జంగయ్య శ్రీనివాస్,నర్సిములు,శ్రీనివాస్,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతి అహింస మార్గమే సమాజానికి మేలు చేస్తుంది

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వీ బి కృష్ణారావు

**ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పురపాలక కేంద్రంలో బాపూ జయంతి అక్టోబర్ రెండవ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చౌటుప్పల మండల గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో పురపాల కేంద్రంలోని గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది .ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె వి బి కృష్ణారావు గారు మాట్లాడుతూ ప్రజలందరూ మహాత్మా గాంధీ చూపిన దారిలో నడవాలని శాంతి అహింస మార్గమే సమాజానికి మేలు చేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు వెన్ రెడ్డి సంధ్య, మండల ప్రధాన కార్యదర్శి బుజ్జిని మంజుల పోలోజు శ్రీలత వనం మమత, తూర్పునూరు భవాని, నిమ్మల ఆండాలు, పోలోజు నీరజ, గంజి విజయలక్ష్మి, డాక్టర్ గుండు సుజాత గుండు రూపాని, గొల్లపూడి ప్రమీల, సంగిశెట్టి చందన, తదితర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి సిపిఎం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 02: షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను కోరారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా ధారాధాతత్వం చేయడానికి పూనుకుందని, రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, దేశంలో మతతత్వ విధానాలను రెచ్చగొడుతూ మత రాజకీయాలను చేస్తుందని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరల్ స్ఫూర్తిగా విరుద్ధంగా దేశంలో జమిలి ఎన్నికలకు పూనుకుంటుందని ఈ నిర్ణయం సరైంది కాదని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను ఆరోపించారు. మంగళవారం త్రిపురారం గ్రామ శాఖ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ముఖ్యంగా ఆరు ప్రధాన గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు 300 రోజులు గడుస్తున్నా మూడు గ్యారెంటీలు కూడా అమలు చేయలేకపోయారని ఆయన అన్నారు. రైతులకు చేస్తామన్న రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి చేయలేకపోయారని, అనేకమంది అర్హత కలిగిన రైతులు రుణమాఫీ కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి అమలు చేయకుండా వారన్నారు.గత ప్రభుత్వ కాలంలో సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమి లేదని, గత పది సంవత్సరాలుగా పేదలు కొత్త రేషన్ కార్డు లేక,పెన్షన్లు, ఇండ్లు ఇండస్లాలో లేక అనేకమంది ఇబ్బందులు గురవుతున్నారని ఇచ్చి పేదలను ఆదుకోవాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. పేదలకు ఇస్తామన్న హామీలు అమలు చేయకుంటే కమ్యూనిస్టులు పేదల పక్షాన పోరాటాలకు సిద్ధం కావాలని, కేంద్రంలోని మతతత్వ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు శాఖ కార్యదర్శిగా యస్ కే జానీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను , నల్లగొండ నర్సిరెడ్డి,ఎస్కే జానీ,కుందేటి కోటయ్య,నల్లగంటి లింగమ్మ,వి కాశయ్య,నవనీత,హుస్సేన్ అమ్మ బిక్షం,తదితరులు పాల్గొన్నారు

# మహాత్ముడికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 02**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపూజీ జీవితం సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతో గడిచిందన్నారు గాంధీ ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి ఎఎంసి వైస్ చైర్మన్ రవీందర్ మాజీ ఎంపీపీ బాసని చంద్ర ప్రకాష్ ,మండల నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, మార్కండేయ, జంగారెడ్డి, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు

# మహాత్ముని సేవలు మరువలేనివి

**కొత్తూరు అక్టోబర్ 02 ప్రజా గొంతుక )**



మహాత్ముని సేవలు మరువలేని అని తాజా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి,ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు సుదర్శన్ గౌడ్, అంబటి ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ.. సత్యం, సామరస్యం, సమానత్వం సిద్ధాంతాలతోనే గాంధీజీ జీవితం నడిచిందని, గాంధీజీ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్, చిల్కమర్రి నరసింహ,కర్రోళ్ల సురేందర్,మాజీ సర్పంచ్ రవి నాయక్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,మాజీ ఉపసర్పంచ్ లు దశరథ్ నాయక్,నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోవిందు నాయక్, తుప్పర రమేష్,బోకుల రాజు,అంజి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ సిఐ ఆటో డ్రైవర్ అండ్ ఓనర్స్ కౌన్సిలింగ్

**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**



జమ్మికుంట పట్టణ బస్టాండ్ సమీపంలో టౌన్ సిఐ వరగంటి రవి ఆటో యూనియన్ డ్రైవర్లకు ఓనర్లకు పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది వివరాలు ఏమనగా బస్టాండ్ దగ్గర మరియు గాంధీ దగ్గర ఆటో లు అడ్డదిడ్డంగా రాంగ్ పార్కింగ్ చేసినట్లయితే మరియు ప్రజలకి ఇబ్బంది కలగచేసిన వారికి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

## మొక్కలు నాటిన తహసిల్దార్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో ప్రభుత్వ అధికారులు, ఆదివాసీ సంఘం నాయకులు, పలువురు కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నగరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలలో దుమ్ముగూడెం మండల తహసిల్దార్ ఎం. అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అదేవిధంగా దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి మాజీ జడ్పిటిసి తెల్లం



సీతమ్మ క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. ములకపాడులో ఆదివాసి సంఘం నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. లక్ష్మీనగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ 155 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆర్ ఐ వెంకటేశ్వర్లు,గుడ్ల రామ్మోహన్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎండి మస్తాన్ వలిబేగ్, వీరేందర్, చింటూ, సతీష్, మద్ది అంజి, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మట్ట వెంకటేశ్వరరావు, సేవాదళ్ డివిజన్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు కొమ్ము రంజిత్ కుమార్, కిసాన్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట సాంబశివరావు, సీనియర్ నాయకులు కుంజా శ్రీనివాసరావు, అయ్యప్ప రెడ్డి శ్రీధర్, కెల్లా శేఖర్, అప్పల్ రెడ్డి, స్వామి, వేమన రెడ్డి, గడ్డం బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద వారికి ఇల్లు మంజూరు చేయని యెడల

# ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

**ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు: ఎస్ డి ఎల్ రాంబాబు**

**ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం**



ప్రతి గ్రామంలో పక్షపాత ద్వారానే మాని ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేయాలి. ప్రతి దళిత వాడలో ప్రజలకు ఇబ్బంది లేకుండా సరైన వసతి కల్పించాలి. నిరుపేదల సంక్షేమ కోసం ప్రభుత్వం తక్షణమే వారికి ఆర్థిక సహాయం కల్పించాలి. పేదవాల్ల ఇల్లు నిర్మాణం కొరకు ఇప్పుడున్న ధరల రిత్య ఇందిరమ్మ ఇంటికి అయ్యేంతవరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. పైన తెలిపిన మా డిమాండ్లను నిరవేర్చని పక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ పక్షాన ఆమరణ నిరాహార దీక్షకు ఎస్ డి ఎల్ రాంబాబు పూనుకుంటాడని పత్రిక ముఖాన తెలియజేశారు.

# రెండు ఉద్యోగాలు సాధించిన కోనాపూర్ యువకుడు.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 02:**




కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన తోట వసంత్ కుమార్ ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో స్పెషల్ ఎడ్యుకేషనల్ స్కూల్ అసిస్టెంట్ లో జిల్లా మొదటి ర్యాంకు, తెలంగాణ రాష్ట్రంలో 5వ ర్యాంక్ మరియు ఎస్ జి టి లో జిల్లా రెండవ ర్యాంకు సాధించిన వసంత్ కుమార్ ను పలువురు కొనియాడారు. బాన్సువాడ మండలంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో ఐఆర్పి విధులు నిర్వహిస్తూనే రెండు ఉద్యోగాలు సాధించడంతో గ్రామ ప్రజలు అభినందించారు.

# స్వాతంత్రం తెచ్చాడు సంబరాల్లో పాల్గొనలేదు గాంధీ

**బ్రిటిష్ కాలం నాటి చట్టాలను తొలగించాలి**

**గాంధీ మార్గాన్ని ఆసరాగా తీసుకొని దేశాన్ని విభజించారు**

**గంగవరం రామకృష్ణారెడ్డి.**



ప్రజా గొంతుక న్యూస్ వనపర్తి జిల్లా :

భారతదేశానికి ఆగస్టు 15 1947 నా స్వతంత్రం వచ్చినప్పుడు ఆనాటి మొదటి స్వాతంత్ర సంబరాల్లో ఎక్కడ కూడా గాంధీ మాట్లాడినట్టు సెలబ్రేట్ చేసుకున్నట్లు మనం ఇక్కడ ఫొటోస్ కూడా మనకు కనిపించవు అప్పుడు మాత్మ గాంధీ ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు? అని మనకు అనుమానాలు కలుగుతాయని, స్వాతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన ఆయన సంబరాల్లో ఎందుకు పాల్గొనలేదని గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. గాంధీజీ స్వాతంత్రము లభించిన రోజు ఢిల్లీకి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న బెంగాల్లోని నోవఖాళీ అనే ప్రాంతంలో ఉన్నారు. ఆప్రాంతంలో హిందూ ముస్లింల మత ఘర్షణలను ఆపాలని ఆయన అక్కడ నిరాహార దీక్ష చేస్తున్నాడు. స్వాతంత్రం వస్తుందన్న విషయాన్ని గమనించిన నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ లు గాంధీజీ కి సమాచారం ఇచ్చారు, మీరు ఈ సంబరాల్లో పాల్గొని మీ ఆశీస్సులు మాకు ఈ దేశ ప్రజలకు కావాలని ఈ జాతికి పితగా మీకు ఆ బాధ్యత ఉందని వారు తెలిపారు, కానీ గాంధీ ఇక్కడ హిందూ ముస్లింలు ఒకరు ఒకరు చంపుకుంటున్నారు నా ప్రాణాలు వదిలిన సరే ఈ ఘర్షణలు ఆగే వరకు నేను ఇక్కడి నుంచి రాను అని అన్నారు అనిచెప్పారు కావు సంబరాల్లో ఆయన పాల్గొనలేదనిఅన్నారు. నిజానికి గాంధీ ఆశయం వేరు స్వాతంత్రం కోరుకున్నాడు కానీ అవిభక్తదేశంగా స్వాతంత్రం కావాలన్నదే ఆయన ఆశయం,కాని అంగ్లేయులు గాంధీ ఆశయాలకు భిన్నాము 1947 జూన్ 3న బ్రిటన్ గవర్నర్ జనరల్ విస్కౌట్ లూయిస్ మౌంటఆర్బిటాన్, బ్రిటిష్ ఇండియాను రెండుగా విడదీస్తున్నట్లు ప్రకటించాడు, ఒకటి లౌకిక భారతదేశంగా, రెండు ఇస్లామిక్ పాకిస్తాన్ గాను. 1947 జూన్ 3 ప్రకటనలో ఏ మాత్రం మార్పు లేకుండా కచ్చితంగా విడదీయాలనే ఉద్దేశంతో బ్రిటిష్ వారు ఇస్లామిక్ పాకిస్తాన్ కి ఒకరోజు ముందే అనగా 1947 ఆగస్టు 14న స్వాతంత్రం ప్రకటించినట్లు అధికారికంగా వారికి సంబరాలు చేసుకోవడానికి అనుమతించారు. 1947 ఆగస్టు 15 నా భారతదేశానికి స్వాతంత్ర దేశంగా ప్రకటించారు. స్వాతంత్ర సమరయోధుల్లో ఇది చాలామందికి నచ్చలేదు గాంధీ ఏమో ఒక పక్క హిందూ ముస్లింలు ఒకే దేశంగా ఉండాలి పాకిస్తాన్ భారత్ అంతా ఒక్కటే అంటూ ప్రజల్లో భేదభావాలు లేకుండా, ఉండాలని హిందూ ముస్లింలు ఒకరికొకరు చంపుకుంటున్నారని ఈ కలకత్తా వదిలి నా ప్రాణాలు పోయినా సరే ఇక్కడ ప్రాంతంలో శాంతిని నెలకొల్పుతానని పట్టుబట్టి కూర్చున్నారు, బ్రిటిష్ వారు గాంధీ మార్గాన్ని ఆసరాగా తీసుకొని అరకొరక నాయకులను ఒప్పించి స్వాతంత్రాన్ని ఇచ్చి వెళ్లిపోయారు. కానీ భారతదేశంలో అప్పటి సమస్యలు ఇప్పటికీ ఎప్పటికీ పరిష్కారం కాకుండా ఉండడానికి కారణం బ్రిటిష్ చట్టాలు ఇంకా కొన్ని అమలులో ఉన్నాయని వాటిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు., ప్రశాంతంగా ఉన్న భారతదేశాన్ని మతాల వారిగా విడగొట్టి, సమస్యలను జఠినంగా చేశారని ఆయన అన్నారు.

# ఈ నెల 10న సెలవు ఇవ్వాలని డిమాండ్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- సద్దుల బతుకమ్మ జరుపుకునే ఈ నెల 10న ప్రభుత్వం అధికారిక సెలవు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ కోరారు. మహిళలు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగను ఆప్షన్స్ కాకుండా రెగ్యులర్ సెలవు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ సభ్యులు సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందిస్తే ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉంటుందని వారు పేర్కొన్నారు.**

# కృష్ణవేణి పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలు


**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 02 :షేక్ షాకీర్: హాలియా**



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలోని స్థానిక కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి మరియు,ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

# ఆయుధాలతో సాధించలేనిది అహింసతో సాధించిన గాంధీ మార్గం అన్నివేళలా ఆచరణీయం

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**




భారతదేశ స్వతంత్ర పోరాట సమయంలో ఆధునిక మారణాయుధాలు కలిగిన బ్రిటిష్ వారితో ఎదురు వెళ్లి అదే ఆయుధాలతో పోరాటం చేయడం వల్ల ఫలితం ఉండదని గ్రహించిన గాంధీ అహింసా వాదంతో తిరుగులేని ఆయుధాన్ని బ్రిటిష్ వారిపై ప్రయోగించి, వారు ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొంటూ చాలా చాకచక్యంగా స్వాతంత్రాన్ని సంపాదించారని ఆ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పొందాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కార్యాలయాల సమీకృత భవన ప్రాంగణంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమాజం ఆర్థికంగా, వ్యవసాయకంగా, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆశించిన గాంధీజి కన్న కలలు సహకారం అవుతున్నాయని ఆయన అన్నారు .ప్రశ్నించడానికి భయపడే ఆనాటి సమాజంలో అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి శాంతియుతంగా అహింసా మార్గంలో నడిపించి బ్రిటీష్ వారిలో వణుకు పుట్టించిన గాంధీ ఆలోచన విధానం నేటికీ విశేషంగానే చెప్పబడుతుందని ఆయన అన్నారు. అనంతరం డాక్టర్ కే.వి.ఆర్ వీరయ్య మహాత్మ గాంధీ పై రచించిన ఆత్మకథ లేక సత్యశోధన పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక రచయిత కమటం వీరయ్యను శాలువా తో సత్కరించారు.

# తెలంగాణలో "బొడ్డెమ్మ" బతుకమ్మ వేడుకలు ప్రారంభం

## పోచమ్మ బస్తీలో బతుకమ్మ ఘనంగా వేడుకలు

**ప్రజా గొంతుక / తెలంగాణ బ్యూరో**






శంషాబాద్ మున్సిపాలిటీలోని పోచమ్మ గడ్డ లో బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మ బస్తీ మహిళలు ఆధ్వర్యంలో వేడుకలు జరిగగా, మహిళలు అందరు రంగు రంగు చీరాలతో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. తొమ్మిది రోజులపాటు తొమ్మిది రకాల నైవేద్యాలతో తెలంగాణ అంతటా, బతుకమ్మ సందడి నెలకొంది. తొమ్మిది రోజులపాటు రోజుకు ఒక రకమైన నైవేద్యాన్ని బతుకమ్మకు సమర్పిస్తారు. మొక్కజన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు తొమ్మిది రోజులు బతుకమ్మకు నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు.తొమ్మిది రోజులపాటు బతుకమ్మను పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు శంషాబాద్ మున్సిపాలిటీ లోని స్థానిక ఖముని చెరువులలో నిమజ్జనం చేస్తారు.

# ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

**ప్రజా గొంతుకన్యూస్ గుర్రంపోడు**

మండలంలోని కొప్పోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గ్రామ మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు చిన్న పెద్ద లేకుండా బతుకమ్మలను పేర్చి చుట్టూ చప్పట్లతో పాటలతో రామాలయం మారు మోగింది





# బోనకల్ మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్ / బోనకల్ // మంద అశోక్**

నేడు గాంధీ జయంతి ని పురస్కరించుకొని బోనకల్ మండల కేంద్రంలో పంచాయతీ ఆఫీస్ నందు సెక్రటరీ కె రాజేశ్వరి పూలతో సత్కరించారు. అనంతరం జరిగిన గ్రామ సభకు సభా అధ్యక్షులు కే రాజేశ్వరి, ముఖ్య అతిథిగా ఎంపీడీవో వివి శాస్త్రి పాల్గొన్నారు. సభను ఉద్దేశించి రాజేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే ప్రజలు కూడా సహకరించాలని సమస్యల పట్ల గ్రామ ప్రజలకు కూడా అధికారులను నిలదీయడం జరిగింది. చికెన్ షాప్ వేస్టేజ్ ను ప్రధాన రహదారి పక్కన వదలడం వలన





కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే గ్రామంలో రోడ్డు పక్కన గేదెలను కట్టి వేయడం అలాగే పెంట దెబ్బలు రోడ్డు పక్కన వేయడం వలన ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీలోని వాటి వ్యర్థాలను వెయ్యవద్దని మరియు మంచినీటి బోర్లను రిపేర్ చేసి ప్రజలకు మంచినీరు అందేలా చూడాలని, గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని, వీధి దీపాల సమస్య నెలకొనడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కోరారు. సమస్యల పట్ల స్పందించిన సెక్రటరీ రాజేశ్వరి ప్రభుత్వం నుంచి గ్రాండ్లు విడుదల అవగానే సమస్యలు పరిష్కరిస్తారని ఆమె తెలపడం జరిగింది. ఎన్జీవో ఎఫెక్ట్ ఆఫీసర్ కె రాణి మాట్లాడుతూ భావితరాల పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని, అలాగే ప్రజలు బాల్యవివాహాలను నిర్మూలించాలని కోరారు. అనంతరం మల్టీ పర్పస్ వర్కర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య సైనా నాయక్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మాజీ ఎంపీటీసీ గుగులోత్ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, అంగన్వాడి టీచర్ రమాదేవి, ఆశ వర్కర్ విజయ, తదితరులు పాల్గొన్నారు.

# కాసిందేవిపేట గ్రామంలో వైభవంగా మొదలైన బతుకమ్మ వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**

ములుగు, అక్టోబర్ 02 : ములుగు జిల్లా, కాసిందేవిపేట గ్రామంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా మొదలయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మను మొదటి రోజు మహిళలు అంతా ఉయ్యాల పాటలు పాడుతూ, బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మహిళ మణులు, ఆడపడుచులు, పిల్లలు, పెద్దలు అందరూ ఇంటి నివాసం నుండి వివిధ రంగు రంగుల పూలతో బతుకమ్మ లను పేర్చి, తల మీద ఎత్తుకొని ఊరిలోనే బొడ్రాయి వద్ద బతుకమ్మ ఆటలు ఉత్సాహంగా, ఉల్లాసంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.







# ఘనంగా బతుకమ్మ పండగ

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వీయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు.తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఓదెల మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో మంగళవారం రోజున మొదలైన బతుకమ్మ పండుగ జాతర వైభవంగా జరుపుకున్నారు.



# తెలంగాణ సాంస్కృతిక వారసత్వ వైభవం బతుకమ్మ పండుగ

## పాశం గోపాల్ రెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు**

తీరొక్క పూలతో తీర్చిదిద్ది ఆటపాటలు,కోలాటాలతో అవధుల్లేని ఆడబిడ్డల ఆనందాలతో జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక వారసత్వ వైభవం బతుకమ్మ పండుగ అని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన పూల పండుగ సందర్భంగా ఆమె తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మద్యం తాగి వెలి జర్ల యువకుడు మృతి

**ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**

ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామానికి చెందిన రాజు అనే యువకుడు మద్యం సేవించి నిర్మానుష ప్రదేశంలో మృతి చెందాడు. బుధవారం ఉదయం మద్యం విక్రయించవద్దని గ్రామా కార్యదర్శికి వినతి అందజేసిన విషయం విధితమే. అప్పటిలోపే ఒక యువకుడు మృతి చెందడంతో గ్రామంలోని విషాద ఛాయలు అలుముకున్నాయి. మద్యం తో కుంటుంబలు చిన్న భిన్నం అవుతున్నాయని అవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్ని కుటుంబాలు మద్యంతో విధిన పడుతున్నాయని తమ గోడు ను వెలబోసుకుంటున్నారు. మద్యంతో ప్రాణాలు పోతున్న అధికారులకు చలనం రావడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ,అబ్కారీ శాఖ అధికారులు మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

